

శివలింగం వద్ద పూజలు చేస్తున్న అర్చకులు


నేడే మహాకుంభాభిషేకం

- కాళేశ్వరానికి భారీగా తరలొస్తున్న భక్తులు
- రెండురోజుల పాటు వైభవంగా సాగిన హోమాలు, ప్రత్యేకపూజలు
- ప్రధాన ఘట్టంలో పాల్గొననున్న మంత్రులు సురేఖ, పొన్నం, శ్రీధర్‌బాబు



7లో..

కాళేశ్వరం వద్ద గోదావరిలో పుణ్య స్నానాలాచరిస్తున్న భక్తులు



స్థానికానికి ముమ్మర కసరత్తు

ఎంపీటీసీ, జడ్పీటీసీ, సర్పంచ్ ఎన్నికలకు సిద్ధమవుతున్న యంత్రాంగం

- పోలింగ్ కేంద్రాలు, సిబ్బంది వివరాలు సిద్ధం చేయాలని ఆదేశాలు
- ఈనెల 15లోపు సిబ్బందికి ఎన్నికల శిక్షణ పూర్తి
- ఇప్పటికే స్వతంత్రులకు కేటాయించే ఫ్రీ సింబల్స్ ప్రకటన
- ఉమ్మడి జిల్లాలో తగ్గనున్న జీపీలు, ఎంపీటీసీలు.. పెరుగనున్న జడ్పీటీసీ స్థానాలు
- మొత్తం 1,678 జీపీలు, 774 ఎంపీటీసీలు, 75జడ్పీటీసీలు
- ఆశావహుల్లో రిజర్వేషన్ల టెన్షన్

7

జిల్లా, మండల ప్రాదేశిక నియోజకవర్గాలు, గ్రామ పంచాయతీలకు త్వరలోనే ఎన్నికలు జరగబోతున్నాయి. ఇందు కోసం యంత్రాంగం కసరత్తు ముమ్మరం చేసింది. ఇందులో భాగంగా ఇప్పటికే స్వతంత్ర అభ్యర్థులకు కేటాయించే ఫ్రీ సింబల్స్‌ను ఎన్నికల సంఘం ప్రకటించింది. అలాగే పోలింగ్ కేంద్రాలు, ఎన్నికల సిబ్బందిని గుర్తించాలని ఎన్నికల సంఘం కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేయగా.. ఆ మేరకు రెవెన్యూ, పోలీస్, పంచాయతీ రాజ్ శాఖ అధికారులు ఏర్పాట్లలో నిమగ్నమవుతున్నారు. ఈనెల 10వ తేదీ లోపు ఎన్నికల రిటర్నింగ్ అధికారులు, సహాయ అధికారులు, పోలింగ్ సిబ్బందిని ఖరారు చేసి.. 15వ తేదీ లోపు శిక్షణ పూర్తి చేసేలా ఉత్తర్వులు అందాయి. అయితే తొలుత జిల్లా, మండల పరిషత్‌లకు ఎన్నికలు నిర్వహించే యోచనలో సర్కారు ఉందని సమాచారం. దాంతో పాటు పోలింగ్ కేంద్రాల ముసాయిదా ప్రకటన, అభ్యంతరాల స్వీకరణ, రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాల నిర్వహణ, పోలింగ్ బూత్‌ల తుది జాబితాల ఖరారు లాంటి వాటికి కూడా మార్గదర్శకాలిచ్చింది. మరోవైపు ఉమ్మడి వరంగల్ జిల్లాలో కొత్త మునిసిపాలిటీలు, కొత్త మండలాల ఏర్పాటుతో జీపీలు, ఎంపీటీసీ స్థానాల సంఖ్య తగ్గనుండగా, జడ్పీటీసీ స్థానాలు పెరుగనున్నాయి. కాగా, స్థానిక సమరంలో తలపడేందుకు 'రెఢీ' అంటున్న ఆశావాహులకు రిజర్వేషన్ల టెన్షన్ పట్టుకుంది.

- వరంగల్, ఆంధ్రజ్యోతి ప్రతినిధి

ఉమ్మడి వరంగల్ జిల్లాలో పంచాయతీలు, మండల, జిల్లా ప్రాదేశిక నియోజకవర్గాల వివరాలు..

జిల్లా	జీపీల సంఖ్య	ఎంపీ టీసీలు	జడ్పీ టీసీలు
వరంగల్	316	130	11
హనుమకొండ	210	129	12
జనగామ	279	122	12
మహబూబాబాద్	456	193	18
భూపాలపల్లి	247	109	12
ములుగు	170	83	10
మొత్తం	1,678	766	75

బీఆర్‌ఎస్‌ను బలోపేతం చేయాలి

- స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలి
- మాజీ ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి
- రాజకీయ పబ్బం గడుపుకుంటున్న రేవంత్ : జ్యోతి



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

చిట్యాల, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి) : బీఆర్‌ఎస్ బలోపేతానికి కార్యకర్తలు, నాయకులు కృషి చేయాలని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి అన్నారు. మండలంలోని జూకల్లు శివారులో ఓ ఫంక్షన్‌హాల్‌లో శనివారం నిర్వహించిన పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశానికి బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతితో కలిసి ఆయన హాజరయ్యారు. వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అభ్యర్థుల ఎంపిక బాధ్యత కార్యకర్తలదే అన్నారు. దొంగలకు మద్దతు ఇవ్వకుండా పార్టీ కోసం పనిచేసే వారిని ఎంపిక చేసుకుని గెలుపించుకోవాలని సూచించారు. ప్రభుత్వం వైఫల్యాలను ప్రజలకు వివరిస్తూ అవగాహన కల్పించాలన్నారు. కార్యకర్తలకు అండగా ఉంటానని, నిత్యం అందుబాటులో ఉంటానని తెలిపారు.

ముఖ్యమంత్రివి డైవర్షన్ రాజకీయాలు

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి డైవర్షన్ రాజకీయం చేస్తున్నారని బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి విమర్శించారు. సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిన ఆయన ప్రజలను పక్కదోవపట్టిస్తూ రాజకీయ పబ్బం గడుపుకుంటున్నారని దుయ్యబట్టారు. సీఎంకు ప్రజల పట్ల చిత్తశుద్ధి లేదని, గత ప్రభుత్వం సంక్షేమ పథకాలను సైతం అమలు చేయకుండా మోసం చేస్తున్నారని ఆరోపించారు. రాజకీయాల్లో గెలుపోటములు సహజమని, రానున్న ఎన్నికల్లో నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేసి పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాలని సూచించారు. త్వరలోనే గ్రామాల్లో పర్యటిస్తామని, పూర్తి స్థాయి గ్రామ కమిటీలను ప్రకటిస్తామని తెలిపారు. మండల అధ్యక్షుడు అల్లం రవీందర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మాజీ జడ్పీటీసీ గొర్రె సాగర్, పీఏసీఎస్ చైర్మన్ కుంభం క్రాంతికుమార్‌రెడ్డి, యూత్ మండల అధ్యక్షుడు తౌటం నవీన్, నాయకులు కర్రె అశోక్‌రెడ్డి, దావు వీరారెడ్డి, మల్లక్క, శ్రీదేవి, మహిపాల్‌రెడ్డి, తిరుపతి, శంకర్ తదితరులు పాల్గొన్నారు.



ఆర్టీఏ.. అవినీతిమయం

- అందినకాడికి దోచుకుంటున్న రవాణా శాఖ అధికారులు
- ఆదాయానికి మించి ఆస్తులు కూడబెట్టుకుంటున్నవైనం
- ఏసీబీకి చిక్కి.. ఊచలు లెక్కపెడుతున్నా మారని తీరు
- డీటీసీ శ్రీనివాస్ పట్టుబడటంతో మరోసారి చర్చ
- ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో ఖమ్మం జైలుకు పుప్పాల
- విధుల్లో నిర్లక్ష్యం చేశారంటూ డీటీవో లక్ష్మిపై వేటు
- చర్యలు తీసుకున్న ఉన్నతాధికారులు



ఏసీబీకి చిక్కి జైలుపాలైన డీటీసీ పుప్పాల శ్రీనివాస్



సస్పెన్షన్‌కు గురైన డీటీవో లక్ష్మి

వరంగల్ క్రైం, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి) : రవాణాశాఖ కార్యాలయాలు అవినీతిమయంగా మారాయి. ముడుపులు ముడితే తప్ప పనులు చేయడం లేదు ఆర్టీఏ అధికారులు. వాహనదారులు ఏ పని కోసం వచ్చిన మామూళ్లు చెల్లించుకోవాల్సిందేనన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. రోజురోజుకు వాహనాల వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో ఆర్టీఏ కార్యాలయాలకు సేవల కోసం వచ్చే వాహనదారుల సంఖ్య కూడా పెరుగుతోంది. దానికి తగ్గట్టు ఆర్‌టీఏ కార్యాలయాల్లో పనిచేసే అధికారులు కాసుకు కూర్చుంటున్నారనే చర్చ జరుగుతోంది. కోడ్ భాషతో రూ.కోట్లు వెనుకేస్తుకుటుంటున్నారని బాధితులు బహిరంగంగానే ఆరోపిస్తున్నారు. ఆర్టీఏ కార్యాయాలకు వెళితే పైస లేనిదే పని కాదని పలువురు వాహనదారులు అంటున్నారు. ఈ తరహాలోనే ఉమ్మడి వరంగల్, ఖమ్మం జిల్లాలకు డిప్యూటీ కమిషనర్ అయిన పుప్పాల శ్రీనువాస్ ఆదాయానికి మించి ఆస్తులు కూడబెట్టుకున్నారని, ఏసీబీకి చిక్కి జైలు పాలయ్యారని, ఇదే రీతిలో ఆర్టీఏ కార్యాలయాల్లోని అధికారులు, సిబ్బంది అవినీతి పెచ్చుమీరిపోయిందన్న చర్చ జరుగుతోంది. ఈ నేపథ్యంలో విధి నిర్వహణలో అలసత్వం వహించారన్న ఆరోపణలు ఎదుర్కొంటున్న వరంగల్ డీటీవో లక్ష్మిపై ఉన్నతాధికారులు సస్పెన్షన్ వేటు వేయడం, ఏసీబీ దాడులు, డీటీసీ శ్రీనివాస్ అరెస్టు క్రమంలోనే ఇది కూడా జరగడం ఆ శాఖలో తీవ్ర కలవరం రేపుతోంది. అవినీతికి అలవాటు పడిన అధికారులు, సిబ్బందిలో వణుకుమొదలైంది. ఎన్ని సార్లు, ఎంతమంది అధికారులు అవినీతి కేసుల్లో దొరుకుతున్నా ఊచలు లెక్కపెడుతున్నా ఆర్టీఏ కార్యాలయాల్లో అవినీతి జాడ్యం మాత్రంవీడటం లేదన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

అవినీతికి మరిగి... ఊచలు లెక్కపెడుతున్నారు...

నెలనెలా వచ్చే జీతం చాలదన్నట్టు అవినీతి సొమ్ముకు తెగపడి వాహనదారుల నుంచి

మిగతా 7లో

కాంగ్రెస్ విజయం ఖాయం

- స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీదే గెలుపు
- కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలి
- సంక్షేమ పథకాలను విస్తృతంగా ప్రచారం చేయాలి
- పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి సీతక్క

ములుగు, ఫిబ్రవరి 8(ఆంధ్రజ్యోతి): రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం ఖాయమైందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీశిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క ధీమా వ్యక్తం చేశారు. కార్యకర్తలు, నాయకులు అత్యధిక స్థానాలు గెలుచుకునేందుకు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ములుగు మండలం ఇంచర్లలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ అధ్యక్షతన శనివారం జరిగిన ములుగు, వెంకటాపూర్ మండలాల ముఖ్య కార్యకర్తల సమావేశంలో మంత్రి మాట్లాడారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలలోకి విస్తృతంగా తీసుకెళ్లాలన్నారు. పదేళ్ల పాలించిన కేసీఆర్ రాష్ట్రాన్ని అప్పులకుప్పగా మార్చారని విమర్శించారు. రైతును రాజును చేయాలనే లక్ష్యంతో రేవంత్‌రెడ్డి సర్కారు రూ.2 లక్షల లోపు పంట రుణాలను మాఫీ చేసిందని తెలిపారు. ములుగు నియోజకవర్గంలో రూ.30కోట్ల నిధులతో దళిత, గిరిజన వాడల్లో సీసీ రోడ్లు, డ్రెయినేజీ, కల్వర్టులను నిర్మించినట్టు తెలిపారు. ములుగులో అధునాతన బస్టాండు, ఏటూరునాగారంలో డిపోను మంజూరు చేశామన్నారు. పంచాయతీరాజ్ శాఖ ద్వారా రూ.310 కోట్లతో రోడ్లను నిర్మించామన్నారు. నాయకులు, కార్యకర్తల మధ్య విబేధాలుంటే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. పార్టీ కోసం పనిచేసిన కార్యకర్తలను గుండెల్లో పెట్టుకుంటానని, కష్టపడే వారికే స్థానిక సంస్థల ఎన్నికల్లో టిక్కెట్లు కేటాయిస్తానని స్పష్టం చేశారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ప్రతి హామీనీ నిలబెట్టుకుంటున్నామన్నారు. అర్హులందరికీ రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కల్పిస్తామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి లభిస్తున్న ప్రజాదరణను ఓర్వలేక బీఆర్‌ఎస్ నాయకులు కుట్ర చేస్తున్నారని మండిపడ్డారు. దాన్ని కాంగ్రెస్ శ్రేణులు సమర్థంగా తిప్పికొట్టాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్, పార్టీ ములుగు, వెంకటాపూర్ మండలాల అధ్యక్షుడు ఎమ్డీ.చాంద్‌పాషా, చెన్నోజు సూర్యనారాయణ, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు గొల్లపల్లి రాజేందర్ గౌడ్, టీపీసీసీ నాయకుడు మల్లాడి రాంరెడ్డి, బీసీసెల్ జిల్లా అధ్యక్షుడు వంగ రవియాదవ్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రేగ కల్యాణి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బైరెడ్డి భగవాన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

స్థానిక ఎన్నికలకు సిబ్బందిని నియమించాలి

అధికారులతో కలెక్టర్ రాహుల్‌శర్మ



అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ రాహుల్‌శర్మ

భూపాలపల్లి కలెక్టరేట్, ఫిబ్రవరి 8(ఆంధ్రజ్యోతి): స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సిబ్బంది నియామకానికి కసరత్తు చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. గ్రామ పంచాయతీ, మండల, జిల్లా పరిషత్ ఎన్నికల నిర్వహణపై కలెక్టరేట్‌లో అధికారులతో ఆయన శనివారం సమావేశమయ్యారు. ఈసందర్భంగా మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలను విజయవంతంగా నిర్వహించేందుకు సిబ్బంది నియామకం చేపట్టి శిక్షణ కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు. సిబ్బంది నియామకంలో ఎన్నికల సంఘం మార్గదర్శకాలను పాటిస్తూ కాటారం, భూపాలపల్లి డివిజన్ల వారీగా షెడ్యూల్‌ను రూపొందించాలన్నారు. ఈ సమావేశంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్‌సింగ్, ఏసీఎల్‌బీ విజయలక్ష్మి, డీపీవో నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ శ్రేణుల సంబరాలు



స్వీట్లు తినిపించుకుంటున్న బీజేపీ నేతలు

కాటారం, ఫిబ్రవరి 8(ఆంధ్రజ్యోతి): ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించడం పట్ల ఆ పార్టీ శ్రేణుల్లో హర్షం వ్యక్తమైంది. మండల కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షుడు పాగె రంజిత్‌కుమార్ ఆధ్వర్యంలో నాయకులు శనివారం సాయంత్రం సంబరాలు జరుపు కున్నారు. 27ఏళ్ల తర్వాత ఢిల్లీ శాసనసభ ఎన్నికల్లో బీజేపీ భారీ మెజారిటీతో బాణసంచా కాల్చి, స్వీట్లు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు జిల్లెల్ల శ్రీశైలం, బీజేపీ నాయకులు బొంతల రవి, వంశీ తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి
కార్ అండ్ బైక్ రేస్



ఫిబ్రవరి నెల కూపన్ నంబర్ - 1

పాఠకుని పూర్తి పేరు	:	....
డోర్ నెంబరు	:	....
వీధి పేరు	:	....
గ్రామం / పట్టణం	:	....
మండలం	:	....
జిల్లా	:	....
పోస్టల్ పిన్‌కోడ్	:	....
ఫోన్ నంబర్	:	....

నాలుగు నెలల్లో ఆంధ్రజ్యోతి డ్రాలో ఇది ఫిబ్రవరి నెల మొదటి కూపన్ ఈ కూపన్‌లో మీ అడ్రస్ పూర్తి చేసి ఈ నెలలో ఇచ్చే మూడు కూపన్లను ఒక సెట్‌గా చేసి 2025 మార్చ్ నెల 10వ తేది నాటికి ఈ క్రింది అడ్రస్‌కు పోస్ట్ ద్వారా కాని, స్వయంగా కాని అందచేయవలెను.

నోట్ : సెట్‌గా కాకుండా విడిగా పంపిన కూపన్లు చెల్లవు.
* చట్ట ప్రకారం నిబంధనలు వర్తించును.



కూపన్లు పంపవలసిన చిరునామా
అడ్రస్ : ఆంధ్రజ్యోతి బిల్డింగ్స్,
సర్వే నెం. 1054, మడికొండ, జిల్లా హనుమకొండ, పిన్‌కోడ్-506142
అసిస్టెంట్ మేనేజర్ (సర్క్యులేషన్) సెల్: 9985411664, బ్రాంచ్ మేనేజర్: 9985411661

విద్యారంగానికి 15 శాతం నిధులు కేటాయించాలి

• అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్‌టొప్పొకు టీపీటీఎఫ్ వినతి




కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన తెలుపుతున్న టీపీటీఎఫ్ నాయకులు

మహబూబాబాద్ ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్‌లో విద్యారంగానికి 15 శాతం నిధులు కేటాయించాలని టీపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కవిత ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట తెలంగాణ రాష్ట్ర విద్యాపరిరక్షణ కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు శనివారం నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ జోడో యాత్ర సందర్భంగా కాంగ్రెస్ అధికారంలోకి వస్తే విద్యా రంగానికి 15 శాతం నిధులు కేటాయిస్తామన్నారని తెలిపారు. అధికారం చేపట్టిన కాంగ్రెస్ గత ప్రభుత్వాల వలే బడ్జెట్‌లో విద్యారంగానికి 7 శాతం నిధులు మాత్రమే కేటాయించిందని పేర్కొన్నారు. గత ప్రభుత్వం చేసిన అప్పుల కారణంగా ఏర్పడిన ఆర్థికలోటు దృష్ట్యా విద్యారంగానికి తక్కువ బడ్జెట్ కేటాయించామని, భవిష్యత్తులో ఎక్కువ నిధులు కేటాయిస్తామని చెప్పడం పరికాదన్నారు. ప్రభుత్వం ప్రస్తుతం వారిక బడ్జెట్ ఫిబ్రవరి నెలలో ప్రవేశపెట్టబోతున్నందున విద్యారంగానికి 15శాతం నిధులు కేటాయించాలన్నారు. అనంతరం సదరు డిమాండ్‌తో కూడిన వినతి పత్రాన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పొకు వినతి పత్రం అందజేశారు.

ఈ కార్యక్రమంలో నాయకులు షైన శ్రీనివాస్, బలాష్టి రమేష్, భాస్కర్,నాగరాజు, రాజు, జనార్ధన్, విష్ణువర్ధన్, వెంకటేశ్వర్లు, బిక్షపతి, భావ్‌సింగ్, బాబురావు, విద్యాసాగర్, వీరస్వామి, కార్తీక్, శ్రీనివాస్, రమేష్, రజీయుద్దీన్, జబర్‌లాల్, ప్రకాశం పాల్గొన్నారు.

గురుకులాన్ని సందర్శించిన అధికారులు

గూడూరు, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి) : దామరవంచ గిరిజన బాలుర గురుకుల పాఠశాలలో విద్యార్థులు అస్వస్థతకు గురైన విషయం తెలుసుకున్న డీఎంఅండ్‌హెచ్‌వో మురళీధర్, ఆర్సీవో హరిసింగ్, అయోధ్యపురం పీహెచ్‌సీ వైద్యాధికారి యమున శనివారం సందర్శించారు. గురుకులంలోని వంటగది, స్టోర్ రూం, పరిసరాలను పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. అస్వస్థతకు గురైన 17 మంది విద్యార్థులను పరీక్షించి అనిల్ అనే విద్యార్థిని చికిత్స నిమిత్తం గూడూరు సామాజిక ఆరోగ్య కేంద్రానికి తరలించినట్లు చెప్పారు.





హేమాచల క్షేత్రంలో సుందరంగా అలంకరించిన స్వామి వారి మూలవిరాట్, దైవ దర్శనాలు చేసుకుంటున్న భక్తులు

హేమాచల క్షేత్రంలో భక్తుల వెల్లువ

మంగపేట, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి) : ములుగు జిల్లా మంగపేట మండలంలోని మల్లూరు హేమాచల కొండలపై వెలిసియున్న ఆదిలక్ష్మి, చెంచులక్ష్మి సమేత లక్ష్మీనరసింహ స్వామి పుణ్య క్షేత్రంలో సందడి నెలకొంది. స్వామి వారి ఇష్టమైన రోజు కావడంతో శనివారం భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. తెలంగాణలోని పలు జిల్లా నుంచే కాకుండా పొరుగు రాష్ట్రాల నుంచి కూడా వచ్చి స్వామి వారిని దర్శించుకున్నారు. ముందుగా చింతామణి జలధారల వద్ద పుణ్య స్నానాలు ఆచరించారు. అనంతరం జలాంజనేయ స్వామి, పంచముఖాంజనేయస్వామి, వేణుగోపాలస్వామి, రమసత్యనారాయణ స్వామిని దర్శించుకున్నారు. ఆ తర్వాత కొండపై కొలువైన స్వయంభు పుట్టుస్వామిగా విరాజిల్లుతున్న లక్ష్మీనరసింహస్వామిని, పక్కనే కొలువైన ఆదిలక్ష్మి, చెంచులక్ష్మిని దర్శించుకున్నారు. అమ్మవార్లకు చీరె, సారే. పూలమాలలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. స్వామి వారి మూలవిరాట్‌కు ప్రధానార్చకుడు ముక్కమల్ల రాజశేఖరశర్మ ఆధ్వర్యంలో అర్చకులు పవన్‌కుమా రాచార్యులు, ఈశ్వర్‌చంద్‌శర్మ, అనిపెద్ది మురళీకృష్ణశర్మ, వెంకటనా రాయణశర్మ తిలా, తైలాభిషేకాలు నిర్వహించారు. పట్టువస్త్రాలు, గజమాలలతో సర్వంగ సుందరంగా అలంకరించి భక్తులకు దైవ దర్శనాలు గావించారు.

సుమారు 10వేల మంది భక్తులు మొక్కులు చెల్లించుకున్నారని ఆలయ ఈవో శ్రవణం సత్యనారాయణ తెలిపారు. వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా పటిష్ట చర్యలు చేపట్టామన్నారు.

బాలుడి మృతిపై స్పందించిన వైద్య మండలి

తొర్రూరు (మహబూబాబాద్ జిల్లా), ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి) : ఇంజక్షన్ వికటించి.. బాలుడు మృతి చెందిన సంఘటనపై తెలంగాణ వైద్య మండలి స్పందిస్తూ జరిగిన ఘటనపై లిఖితపూర్వకంగా వాగ్మూలం ఇవ్వాలని ఆస్పత్రి వైద్యులు వికాస్, పూర్ణిమ లకు శనివారం ఆదేశాలు జారీ చేసింది. ఈనెల 5వ తేదీన మహబూబాబాద్ జిల్లా తొర్రూరు బాలాజీ నర్సింగ్‌హోంలో డి.సిద్ధార్థ(14) బాలుడికి ఇంజక్షన్ వేసిన కొద్దిసేపటికి మృతి చెందిన ఘటనలో ఆయా ఆస్పత్రి వైద్యులు ఘటనపై వారం రోజుల్లో వ్యక్తిగతంగా తెలంగాణ వైద్య మండలికి వచ్చి, లిఖితపూర్వక వివరణ ఇవ్వాలని తెలంగాణ వైద్య మండలి వైద్యులు లాలయ్య, మహేష్‌కుమార్ ఆదేశించారు. నర్సింగ్ హోంకు సంబంధించిన అనుమతి పత్రాలు, డాక్టర్ల రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్లు, రికార్డులతో హాజరు కావాలన్నారు.

కరెంటు ఉచ్చులు పెడుతున్న ఐదుగురి బైండోవర్

వాజేడు, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి) : విద్యుత్ ఉచ్చులు పెడుతూ జంతువులను వేటాడుతున్న ఐదుగురిని వాజేడు పోలీసులు శనివారం అదుపులోకి తీసుకొని తహసీల్దార్ శ్రీనివాస్ ఎదుట బైండోవర్ చేశారు. వాజేడు ఎస్సై రాజ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని ములకనపల్లికి చెందిన కుడెం లాలయ్య, కుడెం క్రిష్ణ, మడకం రాజు, సప్కాలాలు, కోడే శ్రీనివాస్ జంతువుల వేట కోసం విద్యుత్ ఉచ్చులు అమర్చుతున్నారు. సమాచారం తెలుసుకున్న తెలుసుకున్న పోలీసులు వారిని అదుపులోకి తీసుకొని తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేశారు. కరెంటు తీగలతో విద్యుత్ ఉచ్చులు అమర్చడంతో మూగజీవాలతోపాటు మనుషుల ప్రాణాలు కోల్పోతున్నారని ఎస్సై అన్నారు. ఇలాంటినేరాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



తహసీల్దార్ ఎదుట బైండోవర్‌కు హాజరైన నిందితులు

దామరవంచ గురుకులంలో మరో విద్యార్థికి అస్వస్థత



గూడూరు సామాజిక ఆరోగ్య కేంద్రంలో వరుణ్‌తేజ్‌కు వైద్యం అందిస్తున్న దృశ్యం



అస్వస్థతకు గురైన విద్యార్థి రాహుల్‌ను మహబూబాబాద్‌కు తరలిస్తున్న దృశ్యం

గూడూరు, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి) : మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం దామరవంచ గిరిజన బాలుర గురుకుల పాఠశాలలో శనివారం మరో విద్యార్థి అస్వస్థతకు గురయ్యాడు. గురువారం 16 మంది విద్యార్థులు అస్వస్థతకు గురికాగా, అందులో నలుగురు విద్యార్థులు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. అందుబాటులో ఉన్న గూడూరు సామాజిక ఆరోగ్య కేంద్రంలో చికిత్సనందించి శనివారం వైద్యులు వారిని డిశ్చార్జ్ చేశారు. డిశ్చార్జ్ అయిన నలుగురు విద్యార్థుల్లో ఒక విద్యార్థి లకావత్ రాహుల్ మళ్లీ తీవ్ర అస్వస్థతకు గురికావడంతో గురుకుల సిబ్బంది మళ్లీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. వైద్యులు విద్యార్థికి వైద్యపరీక్షలు నిర్వహించి మెరుగైన వైద్యసేవల కోసం మహబూబాబాద్ జిల్లా ఆస్పత్రికి తరలించారు. ఇదిలా ఉంటే శనివారం గురుకులంలోనే మరో విద్యార్థి బానోత్ వరుణ్‌తేజ్ తీవ్ర అస్వస్థతకు గురికావడంతో అతన్ని గూడూరు సామాజిక ఆరోగ్య కేంద్రానికి తరలించి చికిత్సనందిస్తున్నారు. ప్రస్తుతం వీరిద్దరి ఆరోగ్యం నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు.

బీఆర్ఎస్ నేతలు రాద్ధాంతం మానుకోవాలి

• మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్



దామరవంచ గురుకులంలో కూరగాయలను పరిశీలిస్తున్న మానుకోట ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్

గూడూరు, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి): దామరవంచ గురుకుల పాఠశాలలో విద్యార్థులు అస్వస్థతకు గురైన విషయంలో బీఆర్ఎస్ నేతలు రాద్ధాంతం మానుకోవాలని మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్ అన్నారు. గూడూరు మండలం దామరవంచ గిరిజన బాలుర గురుకుల పాఠశాలను శనివారం ఆయన సందర్శించారు. గురుకులంలోని డైనింగ్‌హాల్, స్టాక్‌రూం, వంటగది, పరిసరాలను పరిశీలించారు. అనంతరం ఉపాధ్యాయులు, విద్యార్థులతో వేర్వేరుగా సమావేశాలు ఏర్పాటు చేసి వివరాలు అడిగి, తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రతీచిన్న సమస్యను ప్రతిపక్షాలు రాద్ధాంతం చేస్తున్నాయని ఆరోపించారు. గురుకుల సిబ్బంది ప్రతిపక్షాలకు ఆయుధం ఇవ్వొద్దని పేర్కొన్నారు. కూరగాయలు సరఫరా చేసే కాంట్రాక్టర్‌కు మెమో జారీ చేయాలని ప్రిన్సిపాల్‌కు సూచించారు. సదరు కాంట్రాక్టర్ మాట్లాడే విధానం కూడా సరిగ్గా లేదన్నారు. 40 శాతం మెస్ చార్జీలు పెరిగినప్పటికి భోజనం నాణ్యతగా అందించకపోవడం వల్ల విద్యార్థులు ఆస్పత్రుల పాలవుతున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట నెక్కొండ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నరేష్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు ప్రదీప్‌రెడ్డి, రమేష్, పద్మ, మంగీలాల్, దామరవంచ గ్రామ కమిటీ నాయకులు పాల్గొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో ఊహించని ఫలితాలు

» రాష్ట్రంలో కాంగ్రెస్ పని అయిపోయింది

» మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు



తొర్రూరులో మాట్లాడుతున్న ఎర్రబెల్లి దయాకర్‌రావు

తొర్రూరు(మహబూబాబాద్ జిల్లా), ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి) : తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వ పరిపాలన ఎఫెక్ట్ ఢిల్లీ ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ పార్టీకి గుండు సున్నా వచ్చిందని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. ఢిల్లీ ఎన్నికల ఫలితాలపై రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు శనివారం తొర్రూరులోని పార్టీ క్యాంపు కార్యాలయంలో కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో అక్కడి ప్రభుత్వ వైఫల్యాలే ఈ ఫలితాలకు కారణం అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ హవా కొనసాగిస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ పని ఐపోయిందని, మొన్న మహారాష్ట్రలో, ఈ రోజు ఢిల్లీలో ప్రజలు ఎక్కడా పట్టించుకోలేదని, లోకల్ బాడీ ఎన్నికల్లో కూడా ఇదే జరుగుతుందన్నారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయకపోవడంతో ప్రజలు తిరగబడుతున్నారని, పంటకు నీళ్లు ఇవ్వలేని స్థితిలో ప్రభుత్వం ఉందన్నారు. రేషన్ కార్డులకు మీ సేవ దరఖాస్తుల పేరిట ఎన్నిసార్లు మోసం చేస్తారని ప్రశ్నించారు. ప్రజాపాలనలో దరఖాస్తులు స్వీకరించి కులగణనలో వివరాలు తీసుకుని గ్రామ సభల పేరిట డ్రామా చేసి మళ్లీ మీ సేవలో దరఖాస్తు చేసుకోవాలనడం సిగ్గుచేటు అన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజలకు ఎలక్షన్ ముందు హామీలు ఇవ్వకుండానే భగీరథ, కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్, ఇతర సంక్షేమ పథకాలు అందించారని, కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చి కూడా అమలుపర్చడంలో విఫలమైందన్నారు. దరఖాస్తుల పేరిట కాలం వెల్లదీయటం మానేసి ప్రజలకు సంక్షేమ పథకాలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సీతారాములు, డాక్టర్ సోమేశ్వర్ రావు, మంగళపల్లి శ్రీనివాస్, టీసీ అంజయ్య, బిందు శ్రీను, ప్రదీప్ రెడ్డి, కుర్ర శ్రీను, ప్రమోద్, లింగన్న, ప్రకాశ్, రవి, జంపా ఉన్నారు.

సైన్స్‌పై ఆసక్తిని పెంపొందించేలా బోధన చేయాలి

• మహబూబాబాద్ డీఈవో రవీందర్‌రెడ్డి


మహబూబాబాద్ ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 8(ఆంధ్రజ్యోతి): పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులు సైన్స్‌పై ఆసక్తిని పెంపొందించేలా బోధన చేయాలని జిల్లా విద్యాశాఖాధికారి రవీందర్‌రెడ్డి అన్నారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో శనివారం సైన్స్ ల్యాబ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నేటి విద్యార్థులే రేపటి భావి శాస్త్రవేత్తలని, ఆ దిశగా విద్యార్థులను తీర్చిదిద్దాలని ఉపాధ్యాయులకు సూచించారు. పాఠశాలకు స్మైల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పాఠశాలకు సైన్స్ ల్యాబ్ పరికరాలను ఉచితంగా అందచేయడం అభినందనీయమన్నారు. విద్యార్థినులు పర్యావరణ పరిరక్షణకు పాటుపడే విధంగా గైడ్ టీచర్లు ప్రదర్శించిన ఎగ్జిబిట్లు ఎంతగానో ఆకట్టుకున్నాయి. హెచ్ఎం ఆరుద్ర వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు గిరిజ, సునిత, సుచిత్ర, శ్వేత, స్మైల్ ఫౌండేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

డిజిటల్ బోర్డులను వినియోగిస్తూ బోధన చేయాలి

పాఠశాలల్లో డిజిటల్ బోర్డులను వినియోగిస్తూ బోధన చేయాలని జిల్లా విద్యాశాఖాధికారి రవీందర్‌రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో జిల్లాలోని గణితం, జీవశాస్త్రం, భౌతికరసాయన శాస్త్రం, సాంఘీక శాస్త్రంకు సంబంధించిన ఐఎఫ్‌పీ ప్యానల్స్, డిజిటల్ బోర్డుల వినియోగంపై శిక్షణ ముగింపు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన డీఈవో మాట్లాడారు. 8,9,10 తరగతుల విద్యార్థులకు ఐఎఫ్‌పీ ద్వారా బోధన చేయాలని, ఇంటర్నెట్ సౌకర్యం లేకుండా పాఠ్యాంశాలు చెప్పవద్దన్నారు. ఈ నెల 11న జరిగే కాంప్లెక్స్ సమావేశాల్లో ఐఎఫ్‌పీల వినియోగాన్ని ఉపాధ్యాయులకు వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో కో-ఆర్డినేటర్లు చంద్రశేఖర్ జాద్, అప్పారావు, కోటియా, సిరినాయక్ పాల్గొన్నారు.

సింగరేణిలో పెరుగుతున్న రాజకీయ జోక్యం

» ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి రాజ్‌కుమార్



సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజ్‌కుమార్

కాకతీయఖని, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి): సింగరేణిలో రోజు రోజుకూ రాజకీయ జోక్యం పెరుగుతోందని ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ విమర్శించారు. భూపాలపల్లి పట్టణంలోని కొమురయ్య భవన్‌లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ పాలనలో ఉన్నప్పటి కంటే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక సింగరేణిలో పైరవీలు పెరిగాయని ఆరోపించారు. ప్రస్తుత పాలనలో నాయకులు బీఆర్ఎస్ హయాంలో కంటే ఎక్కువ పైరవీలు చేస్తూ జేబులు నింపుకుంటున్నారని దుయ్యబట్టారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో రూ.30వేల కోట్ల బకాయిలు ఉంటే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో రూ.33వేల కోట్ల బకాయిలు పెరిగాయన్నారు. కోడ్ ఆఫ్ డిసిప్లిన్ పేరిట అనేక స్కీంలను వాయిదా వేస్తున్నారని అన్నారు. నూతన బొగ్గు గనులను ఏర్పాటు చేయకపోగా ప్రైవేటు సంస్థలకు బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకతలను అప్పగించి సింగరేణిని నిర్వీర్యం చేసే కుట్రలు జరుగుతున్నాయన్నారు. సింగరేణిలో నూతన గనులు రాకంటే భవిష్యత్ ప్రశ్నార్థకం అవుతుందని అన్నారు. సింగరేణి యాజమాన్యం కార్మికుల సమస్యల పట్ల జవాబుదారీ తనంగా పనిచేయడంలేదని విమర్శించారు. స్ట్రక్చర్ మీటింగుల్లో తీసుకున్న నిర్ణయాలు, అలవెన్స్‌లు, క్యాడర్ స్కీం, మారుపేర్లు, డిస్మిస్‌లు వంటి చిన్న చిన్న సమస్యలను పరిష్కరించడంలో యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. సింగరేణి అభివృద్ధి కోసం, నూతన బొగ్గు బావుల ఏర్పాటుకు, కార్మికుల సమస్యల పరిష్కారానికి, యాజమాన్యంపై ఒత్తిడిని తెచ్చేందుకు ఏఐటీయూసీ దశల వారీ పోరాటాలు చేస్తోందన్నారు. భవిష్యత్‌లో సింగరేణి అభివృద్ధి కోసం చేసే ప్రయత్నంలో ఇతర కార్మిక సంఘాలు తమతో కలిసి రావాలని కోరారు. ఈ సమావేశంలో భూపాలపల్లి బ్రాంచి కార్యదర్శి మోటపలుకుల రమేష్, నాయకులు సుధాకర్‌రెడ్డి, రాంచందర్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



WANTED
★ ప్రముఖ రియల్ ఎస్టేట్ రంగంలో అగ్రగామిగానున్న కంపెని యందు జాబ్ చేయుటకై స్త్రీ/పురుషులు కావలెను. సం॥ప్ర॥ 8686448433
AJW-226386

WANTED
★ Wanted Physics 4 Periods Moring and 2nd to 5th Class English E.V.S Teachers St.Theresa School Nekkonda. Contact : 8801802586, 9397696508.
AJW-226069

WANTED
★ పవన్ ఎలక్ట్రికల్ షాపులో పని చేయడానికి అర్జెంట్‌గా వర్కర్ కావలెను. డిమార్ట్ పక్కన, అధాలత్, హన్మకొండ. సం॥ప్ర॥ 9032875606
AJW-5764

WANTED
★ మడికొండ (ధర్మసాగర్) దగ్గరలో ఉన్న పెట్రోల్ బంక్‌లో పనిచేయుటకు మంచి ఉత్సాహవంతులైన వర్కర్స్ కావలెను. సం॥ప్ర॥ 8247771016, 8247771525,
AJW-4038

WANTED
★ శ్రీ సాయిరాం హోమ్ కేర్ హైదరాబాద్‌లో బేబికేర్, పేషెంట్ కేర్, ముసలి వాళ్ళను చూసుకోవడానికి ఆయాలు, నర్సులు & ఇంటిపని, వంటపనికి (ఆడ / మగ) కావలెను. జీతం:18,000/-. ✆ 99490 94607/ 99084 54607
AJB-8676

WANTED
★ హనుమకొండ భీమారంలోని కళాశాల హాస్టల్ నందు పనిచేయుటకు వెంటనే వంట మాస్టర్ కావలెను. సం॥ప్ర॥ 8328484557
AJW-226205

WANTED
★ Hiring Marketing Executives & Technicians for Solar Company Experience & Freshers Can apply Qua: Degree/IT/Diploma Contact : 9618290901.
AJW-15781

WANTED
★ ప్రముఖ కళాశాల వేదాంతులో మెడికాల్ కమ్ అకాడమిక్ కౌన్సిలర్‌గా పనిచేయుటకు ఎడ్యుకేషన్ సెక్టార్‌లో అనుభవం కలిగిన వారు కావలెను. జీతం : 3.5 నుండి 4.5 లక్షల వరకు సం॥ప్ర॥ 7416936037
AJW-15780

WANTED PHARMACISTS
★ హన్మకొండ కిషన్‌పురలో గల మెడికల్ షాపులో ఫార్మసిస్టులుగా చేయుటకు అనుభవం గలవారు మరియు ఫ్రెషర్స్ కావలెను. సంప్రదించండి : 9000505091 మరియు లేడీ రిసెప్షనిస్ట్ : 9393113929 (WhatsApp)
AJW-7639

సెక్యూరిటి గార్డ్స్ & సూపర్ వైజర్స్ కావలెను
★ హన్మకొండ, వరంగల్‌లోని షాపింగ్ మాల్స్, హాస్పిటల్స్, రెస్టారెంట్స్‌లో పని చేయుటకు సెక్యూరిటి గార్డ్స్, సూపర్ వైజర్స్ కావలెను. జీతం : 12000-16000 సం॥ప్ర॥ 9000463426
AJW-226393

గాయత్రి మ్యారేజ్ బ్యూరో
★ పద్మశాలీలకు మాత్రమే స్త్రీ, పురుషులకు, 1వ, 2వ పెండ్లి సంబంధాలు చూడబడును. ఫీజు : 500/- సం॥ప్ర॥ : K.R. ప్రసాద్. 7981817983
AJW-226025

శివగణేష్ మ్యారేజ్ బ్యూరో
★ కేవలం పద్మశాలి విద్యావంతుల దేశ/ విదేశ/ రిచ్/ మంచి వధూవరుల పెళ్ళి సంబంధాలకు సుళువైన షరతులతో శివగణేష్ మ్యారేజ్ బ్యూరో, కాశిబుగ్గ, వరంగల్ . 8801066232.
AJW-226412

ప్రతి నాలుగు లైన్ల క్లాసిఫైడ్ ప్రకటనకు రూ. 250/- మాత్రమే. అదనపు లైనుకు రూ. 45/-

గమనిక : మీరు ఇచ్చే ప్రతీ ప్రకటనలకు 5% GST అదనంగా చెల్లించవలెను.

PLOT FOR SALE
★ Open Plot for Sale 150 Sq.Yards, LRS Clear West Facing, Near Ramalayam Temple, Revenue Colony, Hnk. Cont : 9849828875.
AJW-226391

PLOT FOR SALE
★ తొర్రూర్ ఆర్యభట్ట స్కూల్‌కి సమీపంలో మహబూబాబాద్ మెయిన్ రోడ్‌కి అనుకొని 484 గజాల (48.5'X90') కమర్షియల్ PLOT తూర్పు మరియు దక్షిణం రెండు వైపుల రోడ్లతో అమ్మబడును. సం॥ప్ర॥ 9052046665
AJW-226166

PLOT FOR SALE
★ రాఘవపూర్ (V) స్టేషన్‌ఘన్‌పూర్ (M) సర్వే.నెం. 53 & 54 మేయిన్ రోడ్ వరంగల్ వైపు 299 చ॥గ॥ ప్లాటు అమ్మబడును. సం॥ప్ర॥ 8106523236
AJW-226385

PLOT FOR SALE
★ #28-5-474/A/2 రెడ్డిపురం సాయిశ్రీ కాలనీలో ఒకరూము పేపి చుట్టూ కాంపౌండ్ వాల్ కట్టి, గేటు పెట్టిన 300 గజాల ప్లాటు తూర్పు ఫేసింగ్ కలది అమ్మబడును. Hnk , చౌరస్తా నుండి కేవలం 2 km దూరం. No బ్రోకర్స్. సం॥ప్ర॥ 9395561655.
AJW-226017

PLOT FOR SALE
★ Wgl గొర్రెకుంటలోని 45X60=300 చ॥గ॥ ఉత్తరం ముఖముతో పక్కా రిజిస్ట్రేషన్ గల ప్లాటు అమ్మకమునకు కలదు. సం॥ప్ర॥ 8331888842.
AJW-226425

PLOT FOR SALE
★ HNK యాదవనగర్ పెట్రోల్ పంప్ దగ్గర, రెడ్డిపురం రోడ్, విజయలక్ష్మి కాలని, రోడ్ నెం-2 లో266 Sq.Yards, East Facing ప్లాట్ అమ్మబడును. Ready to Construction. Contact : 9849077814
AJW-226204

PLOT FOR SALE
★ మడికొండ గ్రామంలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీకి 2కి.మి. దూరంలో 243 గ.ల ప్లాటు అర్జెంట్‌గా అమ్మకానికి కలదు. సం॥ప్ర॥ 8793995654
AJM-13109

LAND FOR SALE
★ టేకులగూడెం (మడికొండ) ORR లోపల బి.టి. రోడ్‌కి 2వ బిట్ 12.5 గుంటల భూమి అమ్మకమునకు కలదు. సం॥ప్ర॥ 9985555593, 9100473132
AJW-3913

LAND FOR SALE
★ హంటర్ రోడ్డులో 3.32 ఎకరాలు ITM కాలేజీ అమ్మబడును. హైదరాబాద్ హైవేకు మేసరోడ్డుకు 4వ బిట్ 1600 చ॥గ॥ ఓపెన్ ప్లాట్ మరియు అపార్ట్‌మెంట్స్, వ్యవసాయ భూములు అమ్మబడును. సం॥ప్ర॥ 9849458367
AJW-3904

HOUSE FOR SALE
★ ఆత్మకూరు దగ్గరలో 1 ఎకరం 24 గుంటల భూమి అమ్మకానికి కలదు. ఉత్తరం 80 ఫీట్ల డాంబర్ రోడ్, తూర్పు 40 ఫీట్ల రోడ్డు (నార్త్ ఈస్ట్) భూమి కలదు. మెయిన్ రోడ్డు సుమారు 453 ఫీట్ ఫేసింగ్ కలదు. సం॥ప్ర॥ 8099101699
AJW-226043

HOUSE FOR SALE
★ HNK సుబేదారి రెవెన్యూ కాలని-2 నార్త్ ఈస్ట్ ఫేసింగ్ 2 వైపుల కార్నర్ రోడ్ గల H.No: 1-7-110, 106 చ॥గ॥ పాత ఇల్లు అమ్మబడును. ధర 40 లక్షలు. సం॥ప్ర॥ 9908539392
AJW-226388

HOUSE FOR SALE
★ ఖిలా వరంగల్ మండలం గుంటూరుపల్లి గ్రామం (Near బొల్లికుంట రోడ్) తూర్పు ముఖంతో గల కొత్త ఇల్లు 250 గజాల స్థలంలో 1600 Sq.yrd G+1 3 BHK పక్కా రిజిస్ట్రేషన్ గలది అమ్మబడును. సం॥ప్ర॥ 9347499270, 7416690305.
AJW-226421

HOUSE FOR SALE
★ వరంగల్ మట్టెవాడలోని రేకులపల్లి వాడలో తూర్పు ముఖముతో గల పాత ఇల్లు 113 Sq.Yrds పక్కా రిజిస్ట్రేషన్ గలది అమ్మబడును. సం॥ప్ర॥ 8331888842
AJW-226425

3+2 స్కీం కలదు

CHANGE OF NAME
★ I, VATICHETTI VENKATARAMANA (Old Name), H.No: 23-6-185/5, Hunter Road, Shayampeta, Hanumakonda, T.G. Have Changed my Name From VATICHETTI VENKATARAMANA to VOGILISHETTY VENKATARAMANA (New Name), S/o. VOGILISHETTY VEERASWAMY in all my Records.
AJW-226202

CHANGE OF NAME
★ I, VIJAYA VATICHETTI (Old Name), H.No: 18-4-165,Kamunipenta, Kareemabad, Warangal, T.G. VIJAYA VATICHETTI to VOGILISHETTY VIJAYA (New Name) W/o. VOGILISHETTY VEERASWAMY in all my Records
AJW-226202

CHANGE OF NAME
★ I, UMADEVI VATICHETTI (Old Name), H.No: 23-6-185/5, Hunter Road, Shayampeta, Hanumakonda, T.G. Have Changed my Name From UMADEVI VATCHETTI to VOGILISHETTY UMADEVI (New Name) W/o. VOGILISHETTY VENKATARAMANA in all my Records
AJW-226202

CHANGE OF NAME
★ I, RAVIMOHAN KONDLA (Old Name), H.No: 13-04-249, Matwada, Warangal, T.G. Have Changed my name from RAVIMOHAN KONDLA to RAVIMOHAN KONDLE (New Name) S/o. CHANDRAMOULI KONDLE in all my Records
AJW-226202

CHANGE OF NAME
★ I, MANJULA KONDLA (Old Name), H.No: 13-04-249, Matwada, Warangal, T.G. Have Changed my name from MANJULA KONDLA to MANJULA KONDLE (New Name) W/o. RAVIMOHAN KONDLE in all my Records
AJW-226202

CHANGE OF NAME
★ I, MANASA CHENNAM (Old Name), H.No: 5-1-143, Kothur Transformer, Hanumakonda T.G. Have Changed my name from MANASA CHENNAM to MANASA SHYAMALA (New Name) W/o. SRIPAL CHENNAM in all my records
AJW-226202

రియల్ ఎస్టేట్
★ ఘట్‌కేసర్ HMDA అప్రూవ్డ్ ప్లాట్స్ అమ్మబడును. కొనబడును. సంప్రదించండి. 9505032103
AJH-002904

భూమి అమ్మబడును
★ ఇనుగుర్తి గ్రా॥ మం॥ Sy.No. 814/4,814/11 వ్యవసాయ భూమి (విస్తీర్ణం) 6.22 గుంటలు, ఇనుగుర్తి, మండల ఆఫీస్ నుండి 1Km లో కమర్షియల్ & రైస్ మిల్లులకు అనువైనది. సం॥ప్ర॥ 9167783117
AJW-226426

పాఠకులకు ముఖ్య గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడీవిటి

CHANGE OF NAME
★ I, KHUDDUSAHMED MOHMMED @ MD KUDDUS AHMED @ MD KHUDDUS AHMED @ MOHMMED KHUDDUSAHMED S/o. GULAM MAHAMOOD @ GULAMMAHAMOOD @ MOHMESD GULAM MAHAMOOD @ MD GULAM MOHAMOOD (Old Names) Age.40, D.O.B. 01-03-1985, for the purpose of Correction of Wrong entries According in all documents and Govt records, due to parental Mistakes, Shall therefore be Known as MOHAMMED KHUDDUS AHMED S/o. GULAM MAHAMOOD (New Name) for all Purpose
AJW-226427

CHANGE OF NAME
★ I, KUNCHAPU JAMPANNA, S/O. KUNCHEPU VENKANNA, MOTHER NAME : KUNCHEPU KOUSALYA (Old Name), H.No. 7-25, Pedda Kistapuram (V), Garla (M), Mahabubabad (Dist) Pin : 507210. Telangana. I have changed my name as KUNCHAPU JAMPANNA, S/O. KUNCHAPU VENKANNA, MOTHER NAME : KUNCHAPU KOUSALAYA (New Name) for all future purposes.
AJW-226073

TOLET
★ క్రొత్తగా నిర్మించబడిన DNL రెసిడెన్షియల్‌లో Flats 2BHK మరియు కమర్షియల్ షెటర్ దానిని అనుకొని 1BHK గలది అతితక్కువ రెంట్‌తో అద్దెకు ఇవ్వబడును. దేశాయిపేట రోడ్, టీచర్స్ కాలనీ, వరంగల్ సెల్ : సంప్ర : 94407 21207
AJK-232225

TO - LET
★ హన్మకొండ కాకాజి కాలనీ, వీణా మెడికేర్ ఎదురుగా మెయిన్ రోడ్‌కు 25x12 Feets గల షట్టర్ కిరాయికి ఇవ్వబడును. వివరాలకై సం॥ప్ర॥ 8341436060
AJW-226482

TO - LET
★ కొత్తగా నిర్మించబడిన DNL రెసిడెన్షియల్‌లో Pent House (Single Bedroom) మరియు కమర్షియల్ షెటర్ దానిని అనుకొని 1BHK గలది అతి తక్కువలో అద్దెకు ఇవ్వబడును. దేశాయిపేట రోడ్, టీచర్స్ కాలనీ, వరంగల్ సం॥ప్ర:94407 21207
AJK-232232

RENT / LEASE
★ 5400 to 43000 Sq.Ft., 6 Floors, 3 lifts Building on NH-365, ready to occupy. Opp : New Collector Office, Kuravi Road, Mahabubabad. Cont : 9740252642, 9440465957
AJW-226074

ప్రకటనల కొరకు సంప్రదించండి
హన్మకొండ
9985411677
9985400013
8978510273
వరంగల్
9985406150
9985408173
జనగామ
9866431354
మహబూబాబాద్
9985418040
తొర్రూర్
9985418040
నర్సంపేట
9985418040
భూపాలపల్లి
9985401232
పరకాల
9985401232

ఆర్టీఏ.. అవినీతి మయం

(5వ పేజీ తరువాయి)

రవాణా శాఖాధికారులు డబ్బులు గుంజి.. తమ ఆస్తులు పెంచుకుంటున్నారు. అవినీతి అధికారుల ఆగడాలు పెచ్చుమీరిపోయి ఏసీబీ అధికారులకు చిక్కి జైలులో ఊచలు లెక్కపెడుతున్నారు. మహబూబాద్ జిల్లా ఎంవీఐ గౌస్‌పాషా అవినీతి శ్రుతిమించిందని, ఆస్తులు విచ్చలవిడిగా సంపాదించారని ఏసీబీ అధి కారులకు సమాచారం రావడంతో గతేడాది మహబూబాబాద్ ఆర్టీఏ కార్యాల యాల్లో తనిఖీలు చేయగా గౌస్‌పాషా ప్రైవేట్ డ్రైవర్ నుంచి గౌస్ పాషాకు సంబంధించిన రూ.2.94కోట్ల లావాదేవీలు జరిగినట్టు తేలింది. ఈ విషయంలో మాహబూబాబాద్ ఆర్టీఏ కార్యాలయం నుంచి ఆరుగురి వ్యక్తులపై ఏసీబీ అధికారులు కేసు నమోదు చేసి జైలుకు పంపించారు. అదే విధంగా పలు అవినీతి ఆరోపణలు నేపథ్యంలో మాహబూబాబాద్ ఆర్టీవో భద్రునాయక్‌ను హైదరాబాద్ ఆర్టీవోకు సరెండర్ చేసినట్టు సమాచారం.

ఖమ్మం జైలుకు డీటీసీ శ్రీనివాస్.. భారీగా ఆస్తుల గుర్తింపు..

ఆదాయానికి మించి ఆస్తులు కలిగి ఉన్నాడని డీటీసీ పుప్పాల శ్రీనివాస్‌పై వచ్చిన ఫిర్యాదులతో ఏసీబీ అధికారులు రంగంలోకి దిగారు. వరంగల్ రేంజ్ ఏసీబీ డీఎస్పీ సాంబయ్య శ్రీనివాస్ కిరాయికి ఉంటున్న హనుమకొండలోని ఇంటితో పాటు ఆయన కార్యాలయం, హైద్రాబాద్‌లోని సొంత నివాసం, సొంత ఊరైన జగిత్యాలలో శుక్రవారం ఉదయం నుంచి అర్ధరాత్రి వరకు సోదాలు నిర్వహించారు. ఈ సోదాల్లో శ్రీనివాస్ ఆదాయానికి మించి ఆస్తులను కలిగి ఉన్నట్టు ఏసీబీ అధికారులు గుర్తించారు. ప్రభుత్వ లెక్కల ప్రకారం ఏసీబీ అధికారుల గుర్తించిన ఆస్తుల విలువ రూ.5కోట్లు ఉండగా మార్కెట్ విలువ ప్రకారం రూ.20కోట్ల వరకు ఉంటుందని అంచనా. హనుమకొండ, హైదరాబాద్, జగిత్యాలలో తనిఖీలు చేయగా 15 ఎకరాల 20 గుంటల వ్యవసాయభూమితో పాటు, 16 ఓపెన్ ప్లాట్లు, బ్యాంకుల్లో సుమారు 6లక్షలు నగదు, అలాగే రూ.50 లక్షల విలువచేసే మూడు ఫోర్ వీలర్లు, ఒక టూ వీలర్ వాహనాలు, రూ.5.29 లక్షల విలువచేసే 23 విదేశీ మద్యం బాటిళ్లు, 20 లక్షల విలువ చేసే బంగారు ఆభరణాలు పట్టుబడ్డట్టు తెలిపారు. కాగా మద్యం బాటిళ్ల పట్టుబడటంతో హైదరాబాద్ శంకర్‌పల్లి ఎక్సైజ్ పోలీసుల కేసు నమోదు చేశారు. శుక్రవారం రాత్రంతా ఏసీబీ కస్టడీలో ఉన్న డీటీసీని శనివారం వరంగల్ ఏసీబీ కోర్టులో హాజరుపరిచి.. న్యాయమూర్తి ఆదేశాలతో ఖమ్మం జైలుకు తరలించారు.

డీటీవో గంధం లక్ష్మి సస్పెన్షన్

ఖిలావరంగల్ : విధులపట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించారన్న ఆరోపణల నేపథ్యంలో వరంగల్ డీటీవో గంధం లక్ష్మిపై సస్పెన్షన్ వేటు పడింది. ఈ మేరకు శనివారం ప్రభుత్వం ఉత్తర్వులిచ్చింది. లక్ష్మి 2024 ఫిబ్రవరిలో విధుల్లో చేరగా.. గత నెలలో నిర్వహించిన జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలలో భాగంగా కలెక్టరేట్‌లో నిర్వహించిన సమావేశంలో తన కార్యాలయంలో సిబ్బంది కొరత ఉందని, ప్రభుత్వం తగిన విధంగా చర్యలు తీసుకోవడంలేదని ఆరోపిస్తూ కలెక్టర్ సత్యశారదతో వాగ్వాదానికి దిగారు. దీనిపై సీరియస్ అయిన కలెక్టర్ ఆమెకు షోకాజ్‌నోటీస్ ఇచ్చారు. దానికి సమాధానం ఇవ్వకపోగా నెల రోజులుగా లక్ష్మి తన కార్యాలయంలో కొందరు ప్రైవేట్ వ్యక్తులను నియమించుకొని విధులకు సక్రమంగా హాజరు కాకపోవడంతో ఆమెను సస్పెండ్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

వరంగల్ అదనపు డీటీవోగా శోభన్‌బాబు



వరంగల్ డీటీవో గంధం లక్ష్మిని సస్పెండ్ చేసిన అధికారులు ఆమె స్థానంలో అదనపు డీటీవోగా ఆర్.శోభన్‌బాబును నియమించారు. దాంతో ఆయన శనివారం బాధ్యతలు చేపట్టారు. 2024 మార్చి 20న వరంగల్ ఆర్టీవోలో ఎంవీఐగా బాధ్యలను స్వీకరించిన శోభన్‌బాబు వరంగల్ డీటీవోగా అదనపు బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ఆయనకు కార్యాలయ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

ఇనుపరాతి గుట్టల్లో.. ఎకో పార్క్



ఇనుపరాతి గుట్టలను ఆనుకొని ఉన్న ధర్మసాగర్ చెరువు మధ్యలోని ఐలాండ్

- నాలుగు వేల ఎకరాల్లో అటవీప్రాంతం
- పర్యాటక ప్రాంతంగా అభివృద్ధికి కుడా ప్రణాళిక
- శరవేగంగా జరుగుతున్న సర్వే
- పర్యాటకుల కోసం సౌకర్యాల కల్పనకు చర్యలు
- అభివృద్ధికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి చొరవ

హనుమకొండ, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి) : హనుమకొండ జిల్లా కేంద్రానికి 20 కి.మీ దూరంలో ఉన్న ఇనుపరాతి గుట్టలను (దేవునూరి గుట్టలు) ఎకో టూరిజం పార్క్‌గా అభివృద్ధి చేసేందుకు కసరత్తు మొదలైంది. కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ (కుడా) ఆధ్వర్యంలో ఈ గుట్టలు, వీటిని ఆవరించి ఉన్న అడవి ప్రాంతాన్నంతటినీ పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేసేందుకు ప్రణాళిక సిద్ధమవుతోంది. ప్రస్తుతం ఈ ప్రాంతంలో సర్వే జరుగుతోంది. గుట్టలు, చుట్టూ అడవి ఎంత మేరకు ఉన్నది పరిధిని నిర్ధారించేందుకు కుడా, అటవీ శాఖ, సర్వే శాఖల అధికారులు సంయుక్తంగా పరిశీలన జరుపుతున్నారు. ఎకో టూరిజం పార్క్‌లో ఏమేం ఉండాలనే దానిపై బ్లూ ప్రింట్‌ను తయారుచేసే బాధ్యతను ఓ కన్సల్టెన్సీ సంస్థకుఅప్పగించాలని యోచిస్తున్నారు. పార్క్ అభివృద్ధికి అయ్యే ఖర్చు, నిధుల సమీకరణపై కుడా అధికారులు ఇప్పటికే ఒక అవగాహనకు వచ్చారు. నిధులను రాష్ట్ర ప్రభుత్వం సమకూరుస్తుందా? లేక మొత్తం వ్యయం కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ భరిస్తుందా? అనే విషయంపై ఇంకా స్పష్టత రాలేదు. పరిస్థితులను బట్టి చూస్తే మొత్తం వ్యయం కుడానే భరించే సూచనలు కనిపిస్తున్నాయి. పర్యాటక శాఖ సహకారాన్ని కూడా తీసుకుంటున్నారు.

కడియం శ్రీహరి చొరవ


ఇనుపరాతి గుట్టలను ఎకో టూరిజం పార్క్‌గా అభివృద్ధి చేసే విషయంలో ఎమ్మెల్యే, మాజీ మంత్రి కడియం శ్రీహరి పట్టుదలతో ఉన్నారు. ఈ ప్రతిపాదనను రాష్ట ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లారు. జిల్లా ఇంచార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కూడా ఇటీవల ఎకో పార్క్ విషయమై సంబంధిత అధికారులతో సూచన ప్రాయంగా చర్చించారు. దీనిపై సమగ్ర చర్చకు త్వరలోనే మంత్రి హైదరాబాద్‌లో ఉన్నత స్థాయి సమావేశం ఏర్పాటు చేయనున్నారు.

నాలుగు వేల ఎకరాల్లో..

ఇపుపరాతి గుట్టలు ధర్మసాగర్, వేలేరు, ఎల్కతుర్తి, భీమదేవరపల్లి మండలాల పరిధిలో ఉన్నాయి. 4,866.17 ఎకరాల్లో విస్తరించి ఉన్న ఈ గుట్టలను అటవీ రక్షిత ప్రాంతంగా, రిజర్వు ఫారెస్టుగా కూడా ప్రకటించాలని పర్యావరణ పరిరక్షణ సంస్థలు చాలా కాలంగా కోరుతున్నాయి. హనుమకొండ జిల్లాలో ఉన్న ఏకైక అటవీ ప్రాంతం ఇది. నిజాం కాలంలోనే దీన్ని అటవీ భూమిగా గుర్తించారు. వివిధ రకాల జంతువులు, ఔషధ మొక్కలు ఇందులో ఉన్నాయి. గుట్టపై విలువైన నిక్షేపాలు ఉండడంతో అక్రమార్కుల కన్ను దీనిపై పడింది. దొంగచాటుగా ఇక్కడ మైనింగ్ జరుగుతోంది. పెద్ద ఎత్తున మట్టిని తవ్వుకపోతున్నారు. ఖనిజాలను గుట్టుచప్పుడు కాకుండా రవాణా చేస్తున్నారు. ఈ గుట్టల్లో బలపాలొద్ది, తీగలొద్ది, జాలులా అనే మూడు జలపాతాలు కూడా ఉన్నాయి. ఈ నీటితో చుట్టు పక్కల ఉన్న దాదాపు 400 ఎకరాలు సాగవుతున్నది. దేవునూరు గ్రామ సమీపంలోని జాలు పక్కనే దాదాపు ఆరేడు ఎకరాల్లో బటర్‌ఫ్లై జోన్ ఉంది. ఇక్కడ వివిధ రకాల సీతాకోక చిలుకలు సందడి చేస్తుంటాయి. గుట్ట మీద మునుల విగ్రహాలు ఉన్నాయి. ఇక్కడ ఏటా కార్తీక పౌర్ణమి రోజు చుట్టు పక్కల ప్రజలు జాలు మల్లన్న జాతర నిర్వహిస్తుంటారు. పూర్వ కాలంలో ఇక్కడ ఏనుగులు సంచరించేవని చెబుతుంటారు. అందుకే ఇక్కడ ఏనుగుల మడుగు అనే ప్రాంతం ఉంది. ఒక ప్పుడు నక్సల్స్ ప్రభావిత ప్రాంతం. ఇందుకు ఆనవాలుగా అమరవీరుల స్థూపం కనిపిస్తుంది. గుట్టల సమీపంలో దేవనూరు, దామెర, కొత్తపల్లి, ఎర్రబెల్లి, నరహరి తండా, ముత్తారం తదితర గ్రామాలు ఉన్నాయి.

పరుచుకున్న పచ్చదనం..

గుట్టల ప్రాంతాన్ని అన్యాక్రాంతం చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. కొంత కాలంలో ఇక్కడ 30 ఎకరాల భూమిని ఆక్రమించేందుకు ప్రయత్నం జరగ్గా చుట్టుపక్కల గ్రామాల ప్రజలు అడ్డుకున్నారు. అటవీ శాఖ ఈ స్థలంలో ప్లాంటేషన్ చేసింది. ఇపుపరాతి గుట్టల ప్రాంతం దట్టమైన చెట్లతో ఆహ్లాదకరంగా ఉంటుంది. పరిసరాలు ఎంతో మనోహరంగా ఉండి మనసుకు ఉల్లాసం కలిగిస్తాయి. ఈ గుట్టలను ఆనుకొని ధర్మసాగర్ చెరువు ఉండడంతో ప్రకృతి రమణీయత ఉట్టిపడుతుంటుంది. పర్యావరణ ప్రేమికులు దేవునూరి గుట్టను తరుచూ సందర్శిస్తుంటారు. తరుచూ ఇక్కడ ట్రెకింగ్ నిర్వహిస్తుంటారు. ఆమ్రపాలి కలెక్టర్‌గా ఉన్నప్పుడు ఇపుపరాతి గుట్టలను పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు కొంత మేరకు చొరవ చూపారు. ఇందులో భాగంగా ఇక్కడ అడవి మధ్యలో పర్యాటక శాఖ కొద్ది రోజులు నైట్ క్యాంపులను కూడా నిర్వహించింది.



కనులవిందుగా ఇనుపరాతి గుట్టల పరిసరాలు

ఎకో పార్క్..

ఎకో పార్క్‌లో భాగంగా మొదట ఒక బేస్ క్యాంపును ఏర్పాటుచేస్తారు. రోప్‌వేను నిర్మిస్తారు. ట్రెక్కింగ్ కోసం గుట్టల మధ్య నుంచి దారిని అభివృద్ధి చేస్తారు. నైట్ క్యాంపుల కోసం ప్రత్యేకంగా షెడ్డులను, వాటి చూట్టు రక్షణ కోసం పటిష్ఠమైన ఫెన్సింగ్‌ను, నైట్ క్యాంపులకు వీలుగా విద్యుత్ దీపాలను ఏర్పాటు చేస్తారు. ఎకో పార్క్‌కు వచ్చిన వారు ఒకటీ రెండు రోజులు విశ్రాంతిగా గడిపేందుకు గుట్టలపైన వెదురు హట్‌లను, లేదా శాశ్వతంగా హోటల్‌ను నిర్మిస్తారు. కెఫెటేరియాను అందుబాటులో ఉంచుతారు. పిల్లలు ఆడుకునేందుకు ప్లేజోన్‌ను, పెద్దల వినోదానికి వివిధ ఆటలకు సంబంధించిన కోర్టులను, పర్యాటకుల భద్రతకు పోలిస్ క్యాంపును ఏర్పాటు చేస్తారు. ధర్మసాగర్ చెరువును సుందరీకరిస్తారు. బండ్‌ను అభివృద్ధి చేస్తారు. చెరువులో విహారానికి బోటింగ్ సౌకర్యాన్ని కూడా కల్పిస్తారు. మానసిక ప్రశాంతత కోసం ధ్యాన మందిరాన్ని, యోగా సెంటర్‌ను కూడా ఏర్పాటు చేస్తారు. ఇనుపరాతి గుట్టల ప్రాంతాన్ని ఎకో టూరిజం పార్క్‌గా అభివృద్ధి చేస్తే ఇది తెలంగాణలోనే అతిపెద్ద పార్క్ అవుతుంది. పర్యాటకుల సంఖ్య పెరుగుతుంది.

అభివృద్ధిపై కలెక్టర్ సమావేశం

ఇనుపరాతి గుట్టలను ఏకో టూరిజం పార్క్‌గా అభి వృద్ధి చేసే విషయమైన కలెక్టర్ ప్రావిణ్య గత నెల 31న సంబంధిత అధికారులతో సమావేశం ఏర్పాటు చేశారు. పార్క్ ఏర్పాటుకు అధికారులు సమన్వయంతో పని చేయా లని కోరారు. అటవీ, రెవెన్యూ, కుడా అధికారులు కలిసి స్థలాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని, భవిష్యత్తులో ఎలాంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా చూడాలని కోరారు. స్థలాన్ని సాధ్యమైనంత త్వరగా కుడాకు అప్పగించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో పాల్గొన్న జిల్లా అటవీ అధికారి లావణ్య, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, హనుమకొండ ఆర్డీవో రమేష్ రాథోడ్, కుడా సీపీవో అజిత్‌రెడ్డి, ఇతర సంబంధిత అధికారులు ఇనుపతి రాతి గుట్టలను ఎకో టూరిజం పార్క్‌గా తీర్చి దిద్దేందుకు తీసుకోవలసిన చర్యలను కలెక్టర్‌కు వివరించారు.

స్థానికానికి ముమ్మర కసరత్తు

- ఎంపీటీసీ, జడ్పీటీసీ, సర్పంచ్ ఎన్నికలకు సిద్ధమవుతున్న యంత్రాంగం
- పోలింగ్ కేంద్రాలు, సిబ్బంది వివరాలు సిద్ధం చేయాలని ఆదేశాలు
- ఈనెల 15లోపు సిబ్బందికి ఎన్నికల శిక్షణ పూర్తి
- ఇప్పటికే స్వతంత్రులకు కేటాయించే ఫ్రీ సింబల్స్ ప్రకటన
- ఉమ్మడి జిల్లాలో తగ్గనున్న జీపీలు, ఎంపీటీసీలు..పెరుగనున్న జడ్పీటీసీ స్థానాలు
- మొత్తం 1,678 జీపీలు, 774 ఎంపీటీసీలు, 75 జడ్పీటీసీలు
- ఆశావహుల్లో రిజర్వేషన్ల టెన్షన్

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి, వరంగల్)

స్థానిక సంస్థల ఎన్నికలకు సర్వం సిద్ధమవుతోంది. సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీల పదవీకాలం పూర్తి కావటంతో ప్రత్యేక పాలన కొనసాగుతుంది. ఈ నేపథ్యంలో లోకల్‌బాడీస్‌కు ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం ముమ్మరంగా కసరత్తు చేస్తోంది. ఇప్పటికే స్వతంత్ర అభ్యర్థులకు కేటాయించే ఫ్రీ సింబల్స్‌ను ఎన్నికల సంఘం ప్రకటించింది. పోలింగ్ కేంద్రాలు, ఎన్నికల సిబ్బందిని గుర్తించి, ఈనెల 15వ తేదీన సిబ్బందికి శిక్షణ కూడా ఇవ్వాలని ఎన్నికల సంఘం ఆదేశాలు జారీ చేసింది. అయితే తొలుత పార్టీ గుర్తుపై ఎన్నికలు జరిగే పరిషత్తు ఎన్నికలను నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు సమాచారం. మరోవైపు ఉమ్మడి వరంగల్ జిల్లాలో కొత్త మునిసిపాలిటీలు, కొత్త మండలాల ఏర్పాటుతో జీపీలు, ఎంపీటీసీ స్థానాల సంఖ్య తగ్గనుండగా, జడ్పీటీసీ స్థానాలు పెరుగనున్నాయి. కాగా, స్థానిక సమరంలో తలపడేందుకు రెడీ అంటున్న ఆశావాహులకు రిజర్వేషన్ల టెన్షన్ పట్టుకుంది.

ఏర్పాట్లలో ఎన్నికల సంఘం..

స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు ఎన్నికల సంఘం కసరత్తు ప్రారంభించింది. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు రెవెన్యూ, పోలీస్, పంచాయతీ రాజ్ శాఖ అధికారులు ఏర్పాట్లలో నిమగ్నమవుతున్నారు. ఈనెల 10వ తేదీలోపు ఎన్నికల రిటర్నింగ్ అధికారులు, సహాయ అధికారులు, పోలింగ్ సిబ్బందిని ఖరారు చేయాలని ఎన్నికల సంఘం కలెక్టర్లను ఆదేశించింది. అలాగే 12వ తేదీలోపు ఆర్‌వోలు, ఏఆర్‌వోలకు శిక్షణ ఇచ్చేందుకు టీవోటీ(ట్రైనర్స్ ఆఫ్ ట్రైనీస్)లు, మాస్టర్ ట్రైనీస్‌కు శిక్షణ ఇవ్వాలని, 15వ తేదీలోపు పీవోలు, ఏపీవోలకు శిక్షణ ఇవ్వాలని ఎన్నికల సంఘం ఆదేశాలను జారీ చేసింది. అలాగే పోలింగ్ కేంద్రాలకు సంబంధించిన ముసాయిదా ప్రకటన 11వ తేదీన జారీ చేసి, అదే రోజు నుంచి 13వ తేదీ వరకు అభ్యంతరాల స్వీకరణ, రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించాలని ఆదేశాలిచ్చింది. 14వ తేదీన పోలింగ్ కేంద్రాలపై అభ్యంతరాలు ఉంటే పరిష్కరించి, 15వ తేదీన పోలింగ్ బూత్‌ల తుది జాబితాను ఖరారు చేయాలని ఆదేశించింది. ఇప్పటికే ఎంపీటీసీ, జడ్పీటీసీలకు సంబంధించిన ఫ్రీ సింబల్స్‌ను ప్రకటించగా.. జాతీయ, ప్రాంతీయ పార్టీల గుర్తులతో పాటు మరో 30 ఫ్రీ సింబల్స్‌ను కేటాయించింది. స్వతంత్రులుగా పోటీ చేసేవారు ఈ గుర్తులను ఎంపిక చేసుకోవచ్చు. జాతీయ, ప్రాంతీయ, రిజిస్టర్ పార్టీల గుర్తులు కాకుండా, ఇండిపెండెంట్ల కోసం ఎయిర్ కండిషనర్, ఆపిల్, పండ్ల బుట్ట, బెల్ట్, బైనాక్యులర్, కెమెరా, క్యారమ్ బోర్డు, చపాతీరోలర్, కోటు, ఫుట్‌బాల్ ఆటగాడు తదితర గుర్తులు కేటాయించారు. అలాగే గ్రామ పంచాయతీ, వార్డు సభ్యులకు పార్టీలరహితంగా ఎన్నికలు జరుగనున్నాయి. వీటికి కూడా గుర్తులు కేటాయించారు. రింగు, కత్తెర, బ్యాట్, ఫుట్‌బాల్, లేడి పర్సు, టీవీ రిమోంట్, టూత్ పేస్టు, గౌను,



గ్యాస్ పొయ్యి, గ్యాస్ సిలిండర్, బీరువా తదితరు గుర్తులను కేటాయించారు. దీంతో ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలోని ఆరు జిల్లాల కలెక్టర్లు రంగంలోకి దిగారు. ఎన్నికల సిబ్బంది నియామకంతో పాటు పోలింగ్ బూత్ కేంద్రాలను పరిశీలిస్తున్నారు. దీంతో ఈ నెల 15వ తేదీ తరువాత ఎప్పుడైనా స్థానిక సంస్థలకు ఎన్నికల నగారా మోగవచ్చనే ప్రచారం జరుగుతోంది.

పెరుగనున్న జడ్పీటీసీలు.. తగ్గిన జీపీలు, ఎంపీటీసీలు..

ఉమ్మడి వరంగల్ జిల్లాలో గ్రామపంచాయతీలు, ఎంపీటీసీ స్థానాలు భారీగా తగ్గనున్నాయి. ఇటీవల ప్రభుత్వం కొత్తగా మూడు మునిసిపాలిటీలను ఏర్పాటు చేసింది. దీంతో మునిసిపాలిటీలుగా ఏర్పడిన గ్రామాలు, విలీనమైన గ్రామాలు పంచాయతీ హోదాతో పాటు ఎంపీటీసీ స్థానాలను కోల్పోనున్నాయి. మహబూబాబాద్ జిల్లా కేసముద్రం ఇటీవల మునిసిపాలిటీగా ప్రకటించారు. కేసముద్రం మునిసిపాలిటీలో కేసముద్రం విలేజ్, టౌన్, అమీనాపురం, ధన్నసరి, సబ్‌స్టేషన్ తండా పంచాయతీలు విలీనం కానున్నాయి. దీంతో మానుకోట జిల్లాలో 461 పంచాయతీలు ఉండగా, ప్రస్తుతం 456 జీపీలకు తగ్గింది. అలాగే ఐదు ఎంపీటీసీ స్థానాలు కూడా రద్దు కానున్నాయి. దీంతో జిల్లాలో మొత్తం 193 ఎంపీటీసీలకు తగ్గనుంది. అలాగే వరంగల్ జిల్లా నర్సంపేట మునిసిపాలిటీలో ఏడు గ్రామ పంచాయతీలను ఇటీవల విలీనం చేశారు. దీంతో వరంగల్ జిల్లాలో 323జీపీల నుంచి 316 పంచాతీలకు తగ్గనుండగా, ఎంపీటీసీలు కూడా నాలుగు తగ్గనున్నాయి. దీంతో వరంగల్‌లో 130 ఎంపీటీసీలకే పరిమితం కానున్నాయి. అలాగే జనగామ జిల్లాలో స్టేషన్‌ఘనపూర్ ఇటీవల మునిసిపాలిటీగా ప్రకటించారు. స్టేషన్‌ఘనపూర్‌తో పాటు శివునిపల్లి, చాగల్ పంచాయతీలను విలీనం చేశారు. దీంతో జనగామ జిల్లాలో పంచాయతీల సంఖ్య 279కి తగ్గగా, మునిసిపాలిటీ పరిధిలో ఉన్న ఆరు ఎంపీటీసీ స్థానాలు తగ్గనున్నాయి. దీంతో జిల్లాలో మొత్తం 122 ఎంపీటీసీ స్థానాలు ఉండనున్నాయి. అలాగే ములుగు జిల్లా కేంద్రం కూడా మునిసిపాలిటీగా ప్రభుత్వం ప్రకటించింది. దీంతో ములుగుతో పాటు ఇందులో విలీనమయ్యే నాలుగు పంచాయతీలు, నాలుగు ఎంపీటీసీ స్థానాలు తగ్గనున్నాయి. దీంతో ములుగు జిల్లాలో 170 జీపీలు, 83 ఎంపీటీసీ స్థానాలే ఉండనున్నాయి. ఇక మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి, సీరోలు, భూపాలపల్లి జిల్లా గోరికొత్తపల్లి, ములుగు జిల్లా మల్లంపల్లి కొత్తగా మండల కేంద్రాలుగా ఏర్పడ్డాయి. దీంతో ఉమ్మడి వరంగల్ జిల్లాలో 71 జడ్పీటీసీలకు గాను, కొత్త మండలానికో జడ్పీటీసీ చొప్పున నాలుగు పెరుగటంతో ఉమ్మడి జిల్లాలో జడ్పీటీసీల సంఖ్య 75కు చేరనున్నాయి. మహబూబాబాద్ జిల్లాలో అత్యధికంగా 18 జడ్పీటీసీలు ఉండగా, ములుగులో అతితక్కువగా 10జడ్పీటీసీలే ఉండనున్నాయి. ఉమ్మడి జిల్లాలో మొత్తం 1,678 జీపీలు, 774 ఎంపీటీసీలు, 75జడ్పీటీసీలున్నాయి. వీటికి తొలుత ఎంపీటీసీ, జడ్పీటీసీలకు ఎన్నికలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. రాజకీయ పార్టీల సింబల్‌తో పరిషత్ ఎన్నికలు జరుగనున్నాయి. వీటి ఫలితాల తరువాత పార్టీల రహితంగా జరిగే సర్పంచ్ ఎన్నికలు నిర్వహించేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తుందనే టాక్ వినబడుతుంది. గత 2019 ఎన్నికల్లో ఆరు జడ్పీ చైర్మన్లతో పాటు మెజారిటీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ఎంపీపీలను బీఆర్ఎస్ గెలుచుకుంది. కాంగ్రెస్ కూడా 2019 ఎన్నికలను పునరావృతం చేసి, స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలనే లక్ష్యంతో ముందుకు వెళుతుందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

ఆశావహులకు రిజర్వేషన్ టెన్షన్..

స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి ఉత్సాహంగా ఉన్న ఆశావాహుల్లో రిజర్వేషన్ టెన్షన్ పట్టుకుంది. పాత రిజర్వేషన్లనే కొనసాగిస్తారా లేదంటే కొత్త రిజర్వేషన్లను అమలు చేస్తారా అనే ఉత్కంఠ నెలకొంది గత ప్రభుత్వం 10ఏళ్ల పాటు ఇవే రిజర్వేషన్లు ఉంటాయని గతంలో ప్రకటించింది. అయితే 2019 ఎన్నికల్లో బీసీలకు 22శాతమే రిజర్వేషన్ కల్పించారు. ఈసారి 42శాతం రిజర్వేషన్ కల్పించాలని బీసీ సంఘాలు ఉద్యమాలు చేస్తున్నాయి. ఇటీవల ప్రభుత్వం నిర్వహించిన సమగ్ర బీసీ కులగణనలో బీసీలు 50శాతానికి పైగా ఉండటంతో ప్రభుత్వం 42శాతం రిజర్వేషన్లకు ఒకే చెప్పుతుందనే ప్రచారం జరుగుతుంది. దీంతో తమ సీటుకు ఎక్కడ ఎసరు వస్తుందోనని జనరల్ సీటుపై ఆశపెట్టుకున్నవారు ఆందోళన చెందుతున్నారు. అంతేకాకుండా కొత్తగా రిజర్వేషన్లు ప్రకటిస్తే, తమ సీటు ఏ వర్గానికి రిజర్వు కోటాలో వెళుతుందో అనే ఉత్కంఠ కూడా వారిలో కనిపిస్తోంది. ఇప్పటికే ఊళ్లలో స్థానిక ఎన్నికల జోష్ నెలకొనగా.. ఆశావాహులు నజరానాలతో ఓటర్లను ఆకట్టుకునే పనిలో నిమగ్నమయ్యారు. అయితే రిజర్వేషన్లు మారితే మాత్రం తమ పరిస్థితి ఏమిటనే ఆందోళనలో ఉన్నారు. మొత్తానికి ఈ నెల 15వ తేదీ తరువాత లోకల్ నగారా మోగుతుందనే జోష్‌లో ఆశావాహులున్నారు.





భక్తులతో సందడిగా ముక్తీశ్వరాలయం, శివలింగం వద్ద పూజలు చేస్తున్న అర్చకులు

నేడే మహా కుంభాభిషేకం

- కాళేశ్వరానికి భారీగా తరలొస్తున్న భక్తులు
- రెండురోజుల పాటు వైభవంగా సాగిన హోమాలు, ప్రత్యేక పూజలు
- నేటి ప్రధాన ఘట్టంలో పాల్గొననున్న మంత్రులు సురేఖ, పొన్నం, శ్రీధర్‌బాబు



గోదావరిలో స్నానాలు చేస్తున్న భక్తులు



ప్రవచనాలిస్తున్న సచ్చిదానంద సరస్వతి స్వామి

మహదేవపూర్, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి) : ప్రఖ్యాత పుణ్యక్షేత్రమైన భూపాల పల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని కాళేశ్వర ముక్తీశ్వరాల యంలో ఆదివారం మహాకుంభాభిషేకం అట్టహాసంగా జరగనుంది. శుక్రవారం ఈ వేడుకలు ప్రారంభ మవగా.. రెండోరోజైన శనివారం వేద పండితులు, అర్చకులు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించా రు. ప్రాతః సూక్త మంత్ర పఠనం, ప్రాతఃకాల పూజలు, చండీ పారాయణం, సహస్ర ఘటాభిషేకం, చండీహోమం, ప్రదోషకాల పూజలు, హారతి, మంత్ర పుష్పం, చతుర్వేద సేవలు జరిగాయి. ఈ మహత్కార్యంలో తెలుగు రాష్ట్రాల నుంచి వచ్చిన రుత్వికులు భాగస్వాములయ్యారు. మంచి ర్యాల జిల్లా అర్చనాపురం వేద పండితుడు మనోహర్‌శర్మ ఆధ్వర్యంలో 50 మంది అర్చకులు పాల్గొంటున్నారు. కాళేశ్వరంలో 1982 ఫిబ్రవరిలో మహా కుంభాభిషేకం జరగ్గా 42 ఏళ్ల అనంతరం జరుగుతున్న ఈ వేడుకలను తిలకించేందుకు భక్తులు అధిక సంఖ్యలో కాళేశ్వరానికి చేరుకుంటున్నారు. అయితే మహా కుంభాభిషేకంతో యంత్ర శక్తి పెరుగుతుందని భక్తులు నమ్ముతున్నారు. ఆదివారం ఉదయం 10.42 గంటలకు ఏపీలోని తుని తపోవన పీఠాధిపతి సచ్చిదానంద సరస్వతి స్వామి నేతృత్వంలో నిర్వహించనుండగా.. ఆదివారం సాయంత్రంతో ఈ ఉత్సవం ముగియ నుంది. భక్తులు భారీగా తరలొస్తున్న నేపథ్యంలో అందుకు అనుగుణంగా ఏర్పాట్లు చేశామని కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. ఇక కుంభాభిషేకం మహా ఘట్టానికి మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు హాజరు కానున్నారు. వారికి రాక నేపథ్యంలో పటిష్ఠ ఏర్పాట్లు చేశామని ఈవో మహేష్ తెలిపారు.

కాళేశ్వరం చేరుకున్న సచ్చిదానంద సరస్వతి

కాళేశ్వరానికి ఏపీలోని తుని తపోవన పిఠాధిపతి సచ్చిదానంద సరస్వతి స్వామి శనివారం సాయంత్రం చేరుకున్నారు. ఆదివారం 10.42 గంటలకు జరిగే మహా కుంభాభిషేకం ప్రధాన ఘట్టం ఆయన చేతుల మీదుగా జరగనుంది. కాళేశ్వరం చేరుకున్న సచిదానంద స్వామికి వేదపండితులు మంత్రోచ్చరణలు, మహిళలు కోలాటాలు, మంగళవాయిద్యాలు, భాజా భజంత్రీలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆలయ గర్భగుడిలో సచ్చిదానంద స్వామి ప్రత్యేక పూజలు చేశారు. పానవట్టంపై ఉన్న లింగాలకు అభిషేకం చేశారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో భక్తులకు ప్రవచనాలు బోధించారు. ఆలయ విశిష్టత, గోపురం తదితర అంశాలు వివరించారు. ముక్తీశ్వరుడిని పూజిస్తే ముక్తి లభిస్తుందన్నారు. మహా కుంభాభిషేకం చేయడం వల్ల ఆలయ ప్రతిష్ఠ మరింత పెరుగుతుందన్నారు. అనంతరం భక్తులకు ఆశీస్సులు ఇచ్చారు.





సచ్చిదానంద స్వామికి స్వాగతం పలుకుతున్న వేదపండితులు, ఆలయ సిబ్బంది, ఆలయం వద్ద పోలీసు బందోబస్తు

బస్టాండు నమూనా సిద్ధం

- ములుగు బస్‌స్టేషన్‌లో పది ప్లాట్ ఫారాలు
- షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం
- మంత్రి సీతక్కకు సమర్పించిన అధికారులు

ములుగు, ఫిబ్రవరి 8(ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రంలో మోడల్ బస్టాండు నిర్మాణానికి చర్యలు ముమ్మరమయ్యాయి. అధునాతన సదుపాయాతో బస్టాండు నిర్మాణానికి రూ.5.11 కోట్ల మంజూరు చేస్తూ ఇటీవల టీజీ ఆర్టీసీ బోర్డు ఇటీవల ఉత్తర్వులిచ్చింది. ఎకరంన్నర విస్తీర్ణంలో ఈ బస్టాండు రూపుదిద్దుకోనున్నది. పది ప్లాట్‌ఫారాలు, కారు పార్కింగ్, టాయ్ లెట్లు, షాపింగ్ కాంప్లెక్స్‌ను ఒకే ప్రాంగణంలో నిర్మించనున్నారు. ఇప్పటికే సర్వే పూర్తిచేసిన ఆర్ అండ్‌బీ అధికారులు పలు నమూనాలను సిద్ధం చేసి రాష్ట్ర


ములుగు బస్టాండు నమూనా చిత్రం

పంచాయతీరాజ్, గ్రామీ ణాభివృద్ధి శాఖ మంత్రి ధనసరి సీతక్కకు సమర్పించారు. మంత్రి ఆమోదించిన నమూనా ప్రకారం నిర్మాణ పనులు త్వరలోనే ప్రారంభం కానున్నాయి. 4795.47 స్క్వేర్‌ఫీట్ల విస్తీర్ణంలో ప్లాట్‌ఫారాలు, 400 ఫీట్ల స్థలంలో టాయ్‌లెట్లు, 3550 స్క్వేర్ ఫీట్ల స్థలంలో బస్టాండు, 2410 స్క్వేర్‌ఫీట్ల స్థలంలో కారు పార్కింగ్‌ను నిర్మించనున్నారు.


ములుగు బస్టాండ్ ప్రాంగణం నమూనా చిత్రం

ఏటూరునాగారంలో 'సెంట్రల్' కాంతులు

ఏటూరునాగారం, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై సెంట్రల్ లైటింగ్స్ పనులు పూర్తయ్యాయి. శనివారం రాత్రి విద్యుద్దీపాలు ప్రారంభమయ్యాయి. రెండు రోజుల క్రితం అక్కడక్కడ కొన్ని లైట్లు మాత్రమే వెలిగించి పరిశీలించిన అధికా రులు, కాంట్రాక్టర్ శనివారం రాత్రి నుంచి పూర్తిగా విలిగించారు. 2024 ఆగస్టు 30న మంత్రి ధనసరి సీతక్క ఈ సెంట్రల్ లైటింగ్ పనులకు శంకుస్థాపన చేశారు. సీఆర్ఆర్ గ్రాంటు కింద రూ. 75 లక్షలతో ఈ పనులను చేపట్టారు. ఏటూరునాగారంలోని చేపల మార్కెట్ నుంచి వైజంక్షన్ వద్ద 163వ జాతీయ రహ దారి వరకు ఈ సెంట్రల్ లైటింగ్‌ను ఏర్పాటు చేశారు. అవన్నీ వెలుగుతుండటంతో స్థానికుల్లో హర్షం వ్యక్తమవుతోంది.


ఏటూరునాగారంలో వెలుగుతున్న సెంట్రల్ లైటింగ్

ఢిల్లీ విజయంతో బీజేపీ సంబరాలు

ములుగు, ఫిబ్రవరి 8(ఆంధ్రజ్యోతి): ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఆపార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శని వారం సాయంత్రం ములుగులో సంబరాలు చేసుకున్నారు. నాయకులు, కార్య కర్తలు జాతీయ రహదారిపైకి వచ్చి బాణాసంచా కాల్చారు. విఠాయి పంచి పెడుతూ పెద్దఎత్తున నినాదాలు చేశారు. పేద, మధ్యతరగతి ప్రజల సంక్షేమం కోసం బీజేపీ అనుసరిస్తున్న విధానాలతోనే ఈవిజయం సాధ్యమైందని, ఢిల్లీలో ఆప్ అవినీతి పాలన అంతమైందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు సిరికొండ బలరాం అన్నారు. మోదీ నాయకత్వంలో భారత్ శక్తివంతమైన దేశంగా అవతరిం చిందన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికలతోపాటు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి శీలమంతుల రవీంద్రాచారి, నాయకులు కొత్త సురేందర్, జినుకుల కృష్ణాకర్‌రావు, సూర్యదేవర విశ్వనాథ్, గంగిశెట్టి రాజ్‌కుమార్, దొంతిరెడ్డి రవిరెడ్డి, లకావత్ రాజ్‌కుమార్, వెంకట్‌రెడ్డి, యాద సంపత్, చక్రి, రాకేష్ రవితేజ, రంజిత్, తదితరులు పాల్గొన్నారు.

మేడారం జాతర పర్యవేక్షణకు ములుగులో కంట్రోల్‌రూం

ములుగు, ఫిబ్రవరి 8(ఆంధ్రజ్యోతి): మేడారం సమ్మక్క, సారలమ్మ చిన్న జాతర పర్యవేక్షణ కోసం జిల్లా కలెక్టరేట్‌లో కంట్రోల్‌రూంను ఏర్పాటు చేస్తూ కలెక్టర్ టీఎస్.దివాకర శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈనెల 12 నుంచి 15 వరకు జాతర జరగనుంది. ఈ నేపథ్యంలో 9 నుంచి 16వరకు భక్తులకు సౌకర్యాలు, ఇతర అంశాల పర్యవేక్షణ కోసం కంట్రోల్‌రూంను ఏర్పాటు చేశారు. ఇందులో ముగ్గురు అధికారులను నియమించారు. జూనియర్ అసిస్టెంట్లు బి.శివకృష్ణ, ఎస్.రాకేష్, పి.దిలీప్‌కు మూడు షిఫ్టుల్లో బాధ్యతలు అప్పగించారు. టోల్ ఫ్రీ నంబర్ 1800-4257109ను అందుబాటులోకి తెచ్చారు.

ఆలయ శిఖర పునర్నిర్మాణానికి శంకుస్థాపన


ఉమాచంద్రశేఖరస్వామి దేవస్థానంలో పూజలు చేస్తున్న అర్చకుడు

మంగపేట, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి) : జయ ఏకదశిని పురష్కరించుకొని మంగపేటలోని శ్రీ ఉమాచంద్రశేఖరస్వామి ఆలయంలో శిఖర పునర్నిర్మాణ పనులకు శనివారం శంకుస్థాపన చేశారు. అర్చకుడు విస్సావజ్జుల నరేష్‌శర్మ ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు, దాతలు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా శివుడి శిఖరం, గణపతి శిఖరం, ఉమాదేవి అమ్మవారి శిఖరం పునర్నిర్మాణ పనులను దాతలు కోరుకొప్పుల శంకర్- రాధిక దంపతులు ప్రారంభించారు. శివాలయం ఎదురుగా ఆర్చి నిర్మాణానికి మంగపేటకు చెందిన జవంగుల రవి- నాగసరిత దంపతులు, మరో ఆర్చికి కాంట్రాక్టర్ శ్రీకాంత్‌రెడ్డి, ఈశాన్యంలో ఆర్చి కోసం దేవస్థానం కమిటీ చైర్మన్ కొలగట్ల నరేష్‌రెడ్డి- సుజాత దంపతులు ముందుకొచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కొలగట్ల నరేష్‌రెడ్డి, కమిటీ సభ్యులు కె. కేశవరావు, కొమరగిరి సామ్రాజ్యం, కె. సురేష్, చాద మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ ఉచ్చులు అమర్చే వారిపై కఠిన చర్యలు


సీఐ, ఎస్సైలతో మాట్లాడుతున్న ఏఎస్పీ

వాజేడు, ఫిబ్రవరి 8(ఆంధ్రజ్యోతి): వన్యమృగాల వేట కోసం విద్యుత్ ఉచ్చులు అమర్చే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఏటూరునాగారం ఏఎస్పీ శివం ఉపాధ్యాయ వెంకటాపురం సీఐ బండారి కుమార్, ఎస్సై గుర్రం కృష్ణప్రసాద్‌కు సూచించారు. పేరూరు పోలీస్‌స్టేషన్‌ను ఆయన శనివారం సందర్శించారు. స్టేషన్‌లో 5-ఎస్ అంశాలను పకడ్బందీగా అమలు చేయాలని అన్నారు. అదే విధంగా సీఆర్పీఎఫ్ క్యాంపులోని అన్ని గార్డులను పరిశీలించారు. సీఆర్పీఎఫ్ డీఎస్పీ, సిబ్బందితో మాట్లాడి వారి సమస్యలనూ అడిగి తెలుసుకున్నారు. పోలీస్‌స్టేషన్‌లో కొత్తగా నిర్మిస్తున్న సెక్యూరిటీ ఫెన్సింగ్‌పై పలు సూచనలు చేశారు. గంజాయి, కోడిపందెలు, పేకాట, అడవి జంతువుల కోసం ఉచ్చులు అమర్చే వారిని ఉపేక్షించొద్దని ఆదేశించారు. మావోయిస్టుల కదలికలపై ఎప్పటికప్పుడు నిఘా ఉంచాలన్నారు.

గోవిందరావుపేటలో బాల్ బ్యాడ్మింటన్ పోటీలు



క్రీడల ప్రారంభ కార్యక్రమంలో మాట్లాడుతున్న సూర్య

గోవిందరావుపేట, ఫిబ్రవరి 8(ఆంధ్రజ్యోతి): అరుణోదయ యూత్‌క్లబ్ ఆధ్వర్యంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల స్థాయి మాస్టర్స్ బాల్ బ్యాడ్మింటన్ ఆహ్వానిత క్రీడోత్సవాలు శనివారం మండలకేంద్రంలో ప్రారంభమయ్యాయి. రెండురోజులపాటు పోటీలు జరగనున్నాయి. యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి ధనసరి సూర్య ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. 45 ఏళ్ల వయసు పైబడిన క్రీడాకారులతో రెండు తెలుగు రాష్ట్రాల స్థాయిలో పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. తక్కువ ఆదరణ ఉన్న బాల్‌బ్యాడ్మింటన్ క్రీడకు పునరుత్తేజం కల్పిస్తూ నిర్వాహకులు నేటి యువతకు ఆదర్శంగా నిలిచారన్నారు. మొబైల్, సోషల్ మీడియా, ఆన్‌లైన్ గేమ్‌లలో మునిగి తేలకుండా శారీరకంగా, మానసికంగా ఉల్లాసం కలిగించే బ్యాడ్మింటన్ వంటి క్రీడలను ఎంపిక చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో క్రీడల నిర్వాహకుడు కొత్తపల్లి ప్రసాదరావు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పాలడుగు వెంకటక్రిష్ణ, అరుణోదయ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

సింగరేణి ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్‌లో విచారణ

కాకతీయఖని, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి): భూపాలపల్లి సింగరేణి ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్‌లో విజిలెన్స్ అధికారులు విచారణ చేపట్టారు. మొక్కలు నాటడంలో అవినీతి జరిగినట్లు సమాచారం అందడంతో ఓ కింది స్థాయి ఉద్యోగిని శుక్రవారం ఉదయం నుంచి రాత్రి 10:30 గంటల వరకు విచారించినట్లు తెలిసింది. 2018 నుంచి 2023 వరకు రికార్డులను పరిశీలించినట్టు సమాచారం. అయితే విజిలెన్స్ అధికారులు సంబంధిత అధికారులను కాకుండా కింది స్థాయి ఉద్యోగిని గంటల తరబడి విచారించడంపై చర్చనీయాంశమైంది. ఇప్పటికే ఎస్‌టీపీపీ సంస్థలో విజిలెన్స్ అధికారులు వేధిస్తున్నారంటూ ఓ ఇంజనీర్ ఆత్మహత్యకు పాల్పడ్డాడని కార్మికులు అంటున్నారు. గతంలో ఇక్కడ పనిచేసిన ఓ అధికారికి, కార్పొరేట్‌లో పనిచేస్తున్న మరో అధికారికి పడక ఒకరిపై మరొకరు విజిలెన్స్‌కు ఫిర్యాదు చేసుకున్నట్లు తెలిసింది.

సమస్యలు పరిష్కరించాలి : కోల్ మైన్స్ ఆఫీసర్స్

తమ సమస్యలను పరిష్కరించా లంటూ కోల్ మైన్స్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆధ్వ ర్యంలో సింగరేణి భూపా లపల్లి ఏరియా ఎస్‌వోటూ జీఎం కవీం ద్రకు శనివారం అధికారుల సం ఘం నాయకులు వినతిపత్రాన్ని అంద జేశారు. 2022-23 సంవత్సరానికి రావా ల్సిన పీఆర్‌సీసీ వెంటనే చెల్లించాలని, అధి కారుల ప్రమోషన్ పాలసీపై వెంటనే నిర్ణ యం తీసుకోవాలని, గత నవంబరులో జరిగిన నిర్మాణాత్మక సమావేశంలో యాజమాన్యం దృష్టికి వచ్చిన అన్ని సమస్యలను పరిష్కరించేందుకు ఆదేశాలివ్వాలని పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో సీఎంవోఏఐ భూపాలపల్లి ఏరియా అధ్యక్షుడు వెంకట్రామిరెడ్డి, జాకీర్ హుస్సేన్, కృష్ణప్రసాద్, నజీర్, కార్తీక్ పాల్గొన్నారు.


వినతి పత్రాన్ని అందజేస్తున్న సీఎంవోఏఐ అధికారులు

వాహన పన్ను సకాలంలో చెల్లించాలి

భూపాలపల్లి కృష్ణకాలనీ, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి): వాహన పన్ను సకాలంలో చెల్లించాలని రవాణాశాఖ జిల్లా అధికారి ఎం.డి.సమ్దానీ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పన్ను చెల్లించకుండా వాహనాలు నడిపితే సీజ్ చేసి కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఆర్థిక సంవత్సరం ముగింపు సందర్భంగా ముమ్మరంగా వాహనాల తనిఖీలు చేపడుతున్నట్టు తెలిపారు. ప్రతీ ఒక్కరు రోడ్డు నియమాలు పాటించాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని, ఫోర్ వీలర్స్ డ్రైవర్లు తప్పకుండా సీట్ బెల్టు ధరించాలని సూచించారు.

చిన్న కాళేశ్వరాన్ని పరిశీలించిన నిట్ ప్రొఫెసర్

మహదేవపూర్, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి): మండలంలోని చిన్న కాళే శ్వరం పంప్ హౌజ్ పనులను నిట్ జియో టెక్నికల్ ప్రొఫెసర్ రమణమూర్తి, క్వాలిటీ కంట్రోలర్ ఎస్ఈ బుచ్చిరెడ్డి శని వారం పరిశీలించారు. అందులో భా గంగా ఎర్రచెరువు, మందరం చెరువు సీవోటీ పనులను నేల స్వభావం, మట్టి నమూనాను పరిశీలించారు. దీంతో పాటు పంప్‌హౌజ్ పనులు ఎలా నడుస్తున్నాయని సంబంధిత అధికారుల అడిగి తెలుసుకున్నారు. వీరి వెంట ఈఈ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణలో నేతకానీలకు తీవ్ర అన్యాయం

మహదేవపూర్, ఫిబ్రవరి 8(ఆంధ్రజ్యోతి) : ఎస్సీ వర్గీకరణలో నేతకానీలకు తీరని అన్యాయం జరిగిందని తెలంగాణ నేతకాని మహర్ కుల హక్కుల పరిరక్షణ సంఘం మండల అధ్యక్షుడు గోగుల నాగేందర్ అన్నారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం వర్గీకరణ విషయంలో పునరాలోచన చేసి కులగణన విషయంలో ప్రత్యేక అధికారిని నియమించాలన్నారు. జనాభా నిష్పత్తి ప్రకారం రిజర్వేషయన్ పెంచాలని కోరారు.

తాటిచెట్ల కూల్చివేతపై నిరసన

కాటారం, ఫిబ్రవరి 8: మండలంలోని శంకరంపల్లి స్టేజీ సమీపంలోని మలుపు వద్ద కాటారం-మంథని ప్రధాన రహదారిని ఫోర్ లేన్ రోడ్డుగా విస్తరిస్తున్న క్రమంలో సుమారు 50 తాటి చెట్లను కాంట్రాక్టర్ కూల్చివేయడంపై గౌడ సం ఘం నాయులు, కల్లు గీత కార్మికులు శనివారం నిరసన తెలిపారు. దూరంగా ఉన్న చెట్లను సైతం ఎలా కూల్చేశారంటూ కాంట్రాక్ట్ సిబ్బందిపై మండిపడ్డారు. నిబంధనల మేరకు రోడ్డు మధ్య నుంచి 12మీటర్ల దూరం వరకు రోడ్డు విస్తరణ పనులు చేస్తుండగా ఆ పరిధిలో ఉన్న చెట్లు కూల్చేశామని, అటవీ అధికారుల అనుమతితోనే ఈ పనులు చేస్తున్నామని వారు వెల్లడించారు. తాటిచెట్లకు అటవీ అధికారులు ఎలా పర్మిషన్ ఇస్తారని, ఎక్సైజ్ అధికారులకు, తమదృష్టికి తీసుకురాకుండా తాటిచెట్లను ఎలా కూలుస్తారని గౌడసంఘం నేతలు చీటూరి రాజలింగు, మార్క రవీందర్, మారగోని రాజబాపు ప్రశ్నించారు. తాటిచెట్ల కూల్చివేతపై అధికారులు తగిన చర్యలు తీసుకోకుంటే రోడ్డు పనులు నిలిపివేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కల్లు గీతకార్మికులు రాజలింగం, రాజబాబు, రవీందర్, వెంకన్న, రాజు, స్వామి తదితరులు పాల్గొన్నారు.


ఆందోళన చేస్తున్న కల్లు గీతకార్మికులు

రామప్ప ఆలయంలో కుళ్లిన కొబ్బరికాయలు

వెంకటాపూర్, ఫిబ్రవరి 8, (ఆంధ్రజ్యోతి): యునెస్కో గుర్తింపు పొందిన సుప్రసిద్ధ రామప్ప దేవాలయం ఆవరణలో కుళ్లిన కొబ్బరికాయల విక్రయాల జోరుగా సాగుతున్నాయి. భక్తులకు ఇవి విస్మయానికి గురిచేస్తున్నాయి. ఎంతో నిష్ఠతో దైవాన్ని ప్రసన్నం చేసుకోవడానికి కొబ్బరికాయలు కొడుతుండగా అవి కుళ్లిపోయి ఉండటం వారిని కలవర పెడుతోంది. 15 రోజులుగా ఆలయంలో ఇదేతంతు కొనసాగుతోందని తెలుస్తోంది. రామప్ప దేవాలయం వద్ద కొబ్బరికాయలు విక్రయించేందుకు వరంగల్ జిల్లా దుగ్గొండి మండలానికి చెందిన ఓ వ్యక్తి రూ. 5లక్షల 31 వేలకు వేలాన్ని పాడుకొని హక్కులు పొందాడు. టెండర్ దక్కించుకున్న ఆ వ్యక్తి కొబ్బరికాయలతోపాటు పసుపు, కుంకుమ, అగర్‌వత్తులు అమ్ముకోవచ్చు. అయితే.. ఆయన విక్రయించిన కొబ్బరికాయల్లో ఇటీవల చాలా వరకు కుళ్లినవి ఉంటున్నాయి. దీంతో భక్తులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా కొబ్బరి ముక్కలు పోగు చేసుకునే కాంట్రాక్టర్‌కు కూడా దీని ద్వారా నష్టం వాటిల్లుతోంది. రామప్ప ఆలయంలో భక్తులు రామలింగేశ్వరుడి కొబ్బరికాయ సమర్పించగా ఒకముక్క భక్తుడికి ఇవ్వగా మరో ముక్క ఆలయంలోనే ఉంటుంది. ముక్కలను పోగు చేసుకునేందుకు ఓ వ్యకి రూ. 47వేలకు టెండర్ దక్కించుకున్నాడు. కుళ్లిన కొబ్బరికాయలు రావడంతో అతడు తీవ్ర నష్టపోతున్నట్టు తెలుస్తోంది.


రామప్ప ఆలయంలో శివలింగం వద్ద కుళ్లిన కొబ్బరి ముక్కలు

విద్యార్థులకు సినీ హీరో వితరణ

ఏటూరునాగారం, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పలు పాఠశాల నిరుపేద విద్యార్థులకు సినీ హీరో సంజోష్ వితరణ చేశారు. రామన్నగూడెం జడ్పీ హైస్కూల్ విద్యార్థులు సుమారు 150 మందికి శనివారం టై, బెల్ట్, షూస్, నోట్‌బుక్స్, ఎగ్జామ్ ప్యాడ్స్, పెన్సిల్స్ పంపిణీ చేశారు. కస్తూర్బా గాంధీ పాఠశాలలోని 96 మంది పదో తరగతి, ఇంటర్ విద్యార్థులకు పరీక్ష కిట్స్‌ను పంపిణీ చేశారు. రామన్నగూడెం జడ్పీహెచ్ఎస్ పాఠశాల నుంచి నేషనల్ సైన్స్ ఫేర్‌కు ఎంపికైన ఇద్దరు విద్యార్థులకు రూ. 10 వేల చొప్పున అందజేశారు. అనంతరం విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేశారు. శంకరాజుపల్లి గ్రామానికి చెందిన సంజోష్ సినిమా రంగంలో రాణిస్తున్నారు. సంజోష్ ఫౌండేషన్ పేరుతో ట్రస్టును నిర్వహిస్తున్నారు. దీని ద్వారా అనేక సామాజిక కార్యక్రమాలు చేపడుతున్నారు. తాను బేవర్స్ సినిమాతో అరంగేట్రం చేశానని, ప్రస్తుతం సోదర సినిమా విడుదలకు సిద్ధంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో విజన్ కంపెనీ సహ వ్యవస్థాపకుడు రాజపల్లి ఉపేంద్ర, ఏటూరునాగారం ఎంఈవో, రామన్నగూడెం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కొయ్యడ మల్లయ్య, ఉపాధ్యాయులు కోడి వెంకటేశ్వర్లు, సయ్యద్ సర్వర్, రాములు తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు పుస్తకాలు, ప్యాడ్స్ అందజేస్తున్న సంజోష్

గొంతెమ్మ గుట్టపై
మహాజాతర ప్రారంభం


లక్ష్మీదేవరకు త్రివేణిసంగమంలో జలాభిషేకం నిర్వహిస్తున్న భక్తులు

కాటారం, ఫిబ్రవరి 8(ఆంధ్రజ్యోతి): మండలంలోని ప్రతాపగిరి సమీపంలోని అటవీప్రాంతంలో గొంతెమ్మ గుట్టపై జాతర నిర్వహణ కమిటీ, ఆదివాసీ నాయకపోడ్ సేవాసంఘం ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు నిర్వహిస్తున్న లక్ష్మీదేవర మహాజాతర శనివారం వైభవంగా ప్రారంభమైంది. మొదటి రోజు వీరాపూర్ గ్రామానికి చెందిన లక్ష్మీదేవరను నిర్వాహకులు కాళేశ్వరం త్రివేణి సంగమ గోదావరిలో జలాభిషేకం, పుణ్యస్నానం చేయించిన అనంతరం గొంతెమ్మగుట్ట కింద, పైన ప్రత్యేక పూజలు నిర్వహించారు. జాతర కోసం ప్రతాపగిరి గ్రామంలో, గొంతెమ్మగుట్టపై గల పాండవ భేరిల వద్ద పచ్చని పందిళ్లు వేశారు. గుట్ట ప్రధాన ద్వారం వద్ద మైసమ్మకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం లక్ష్మీదేవరతో విన్యాసాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో మహా జాతర నిర్వహణ కమిటీ నేతలు మేకల సంతోష్, గుంటి రాజేందర్, మేకల పోచం, కిష్టయ్య, మధునయ్య, పోలం రాజేందర్, మేకల పోచయ్య, ఎర్రయ్య, బీసుల రవీందర్, ఎర్రయ్య, గుంటి రాజు, ధర్మేంద్ర తదితరులు పాల్గొన్నారు.

జాతరలో మౌలిక సౌకర్యాలు కరువు

గొంతెమ్మగుట్ట మహాజాతరలో పలు ప్రాంతాల నుంచి వచ్చే వేలాది మంది భక్తులు, లక్ష్మీదేవరల వెంట వచ్చే పూజారుల కోసం మౌలిక సౌకర్యాలు కరువయ్యాయి. నిధుల లేమితో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. గత ఏడాది మేడారం జాతర నిధుల నుంచి లక్ష్మీదేవర జాతరకు నిధులు మంజూరు చేయగా నీడ కోసం గొంతెమ్మ గుట్టపైన, కింద తడకల పందిళ్లు, తాగునీటి ట్యాంకులు, సోలార్ లైట్లు ఏర్పాటు చేశారు. ఈసారి నిధులు లేకపోవడంతో ప్రతాపగిరి జీపీ నుంచి వాటర్ ట్యాంకర్, శానిటేషన్ కోసం జీపీ సిబ్బందిని కేటాయించగా నిర్వాహణ కమిటీ సభ్యులు టెంట్లు ఏర్పాటు చేస్తున్నారు. అటవీ ప్రాంతంలో గొంతెమ్మ గుట్ట ఉండటంతో జాతర కోసం శాశ్వత ఏర్పాట్లు చేయకుండా అటవీ అధికారులు అడ్డంకులు కల్పిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు చొరవ తీసుకుని గొంతెమ్మగుట్ట జాతరను పెద్ద ఎత్తున జరపడానికి, ప్రతాపగిరిగుట్టను పర్యాటక ప్రదేశంగా అభివృద్ధి చేయడానికి చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

పొలాలకు సోలార్ ఫెన్సింగ్.. విరివిగా వాడుతున్న రైతులు

మల్హర్, ఫిబ్రవరి 8(ఆంధ్రజ్యోతి) : గ్రామాల్లో ఎవరి పంట పొలాలు, చేన్ల వద్ద చూసినా ప్రస్తుతం సోలార్ ఫెన్సింగ్ దర్శనమిస్తోంది. మండల కేంద్రమైన తాడిచర్లతో పాటు పలు గ్రామాల్లో రైతులు దీన్ని వినియోగిస్తున్నారు. ఖర్చు తక్కువతో పాటు ఎలాంటి అపాయం లేకపోవడంతో రైతులు విరివిగా పంట పొలాలు, చేన్ల వద్ద సోలార్ ఫెన్సింగ్‌లను ఏర్పాటు చేస్తున్నారు. గతంలో పంటలను పశువులు, అడవి పందుల బారి నుంచి కాపాడుకోవడానికి రైతులు అనేక ఇబ్బందులు పడ్డారు. పొలాలు వద్ద రాత్రి పూట ఏర్పాటు చేసే విద్యుత్ కంచె వల్ల లాభం కన్నా నష్టమే ఎక్కువని గుర్తించారు. ఇప్పుడు సోలార్ ఫెన్సింగ్ వల్ల అనేక ఇబ్బందులు తప్పింటున్నారు. దీనికి ఎకరాని బ్యాటరీ, ఫెన్సింగ్ వైర్‌తో కలిపి రూ. 12 వేల నుంచి రూ. 16 వేల వరకు ఖర్చు వస్తున్నట్లు రైతులు అంటున్నారు. సోలార్ ప్యానల్ వల్ల ఉదయం అంతా బ్యాటరీ చార్జింగ్ అవుతుందని, అవసరమైనప్పుడు బ్యాటరీ ఆన్‌చేస్తే ఫెన్సింగ్ వైర్ చుట్టూ తక్కువ విద్యుత్ సరఫరా జరిగుతుందని తెలిపారు. ఈ ఫెన్సింగ్‌ను తాకగానే ఒక్కసారిగా షాక్ తగిలినట్లు అనిపిస్తుందని, దీంతో పశువులు, పందులు పరారవుతాయని తెలిపారు. దీని వల్ల ఎలాంటి అపాయం జరగది రైతులు తెలుపుతున్నారు. ప్రభుత్వం సబ్సిడీపై ఈ ఫెన్సింగ్‌ను అందిస్తే మరికొంత మందిని దీన్ని వినియోగిస్తారని అంటున్నారు.


ఫెన్సింగ్ కోసం వినియోగించే సోలార్ ప్యానల్

యువతిని ప్రేమపేరుతో మోసం చేసిన ఉద్యోగి

మరిపెడ పీఎస్‌లో ఫిర్యాదు

మరిపెడ, ఫిబ్రవరి 8 (ఆంధ్రజ్యోతి) : సాఫ్ట్‌వేర్ ఉద్యోగినిని ప్రేమపేరుతో ఓ ఎన్‌టీపీసీ ఉద్యోగి మోసం చేసిన ఘటన మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలో చోటు చేసుకుంది. ఈ ఘటనకు సంబంధి సదరు యువతి, ఆమె కుటుంబసభ్యులు తెలిపిన వివరాల ప్రకారం. మరిపెడ మండలంలోని గుర్రప్పతండాకు చెందిన హలవత్ జయంతి హైదరాబాద్‌లోని ఓ సాఫ్ట్‌వేర్ కంపెనీలో ఉద్యోగిగా పని చేస్తోంది. ఆమెకు దూరపు బంధువైన ఇదే మండలం ఉల్లెపల్లి రెవెన్యూ పరిధి భూక్యాతండాకు చెందిన భూక్యా రాజేందర్ ప్రేమపేరుతో ఆ యువతిని వంచించాడు. రాజేందర్‌కు చెన్నైలోని ఎన్టీపీసీలో ఉద్యోగం రావడంతో ఆమెను దూరం పెట్టి, కుట్రలు చేస్తూ.. మరో పెళ్లికి సిద్ధమవుతున్నాడు. ఈ విషయంపై రాజేందర్‌ను జయంతి కొద్ది రోజుల క్రితం నిలదీసి, పెద్ద మనుషుల పంచాయితీ పెట్టింది. వారు సైతం ఆ యువతికి జరిగిన ఘోరాన్ని తెలుసుకొని, పెళ్లి చేసుకోవాల్సిందేనని చెప్పడం తో తనకు ఆమెతో ఏ సంబంధం లేదని రాజేందర్ దాట వేస్తూ తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నాడు. దీంతో జయంతి మరిపెడ పోలీసులను రెండు రోజుల క్రితం ఆశ్రయించి, ఫిర్యాదు చేసింది. ఇరువురిని పిలిచి కౌన్సెలింగ్ ఇచ్చే ప్రయత్నం పోలీసులు చేస్తున్నట్లు సమాచారం. రాజేందర్ చదువుకు, ఉద్యోగ ప్రయత్నానికి అయిన ఖర్చులన్నీ భరించినట్లు జయంతి స్థానిక విలేకరులకు శనివారం తెలిపి, బోరుమంది. ఉద్యోగం వచ్చాక కట్నకానుకలకు ఆశపడి మరొకరిని పెళ్లి చేసుకోవడానికి తనను మోసం చేస్తున్నాడని ఆరోపిస్తూ.. కన్నీటి పర్యంత మైంది. తనకు న్యాయం చేయాలని పోలీసులను వేడుకుంటుంది. ఈ విషయంపైఎస్సై సతీశ్‌గౌడ్‌ను వివరణ కోరగా.. బాధిత యువతి ఫిర్యాదు మేరకు ఇరు కుటుంబాల బాధ్యులను పిలిచి కౌన్సెలింగ్ ఇస్తున్నామని, వినకపోతే యువతిని మోసం చేసిన వ్యక్తిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని అన్నారు.